

ఆంధ్రపత్రిక

302274

Regd. No. M. 1118

FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO

సంపుటం 51 సంచిక 275

శనివారం 9-1-1965 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

అణ్వస్త్రంమనకుఅనవసరం:దుర్గాపూర్ కాంగ్రెస్‌విషయనిర్ణయసభతీర్మానం

విదేశీవ్యవహారాలపై అధికార ప్రతిపాదనకు ఏకగ్రీవామోదం

ప్రధానిశాస్త్రి హర్షం:అణ్వస్త్రవ్యాప్తిమానవ వినాశానికే దారితీస్తుందని హెచ్చరిక

దుర్గాపూర్, జనవరి 8 :

అంతర్జాతీయ వ్యవహారాలపై అధికార తీర్మానాన్ని నేడు అఖిలభారత జాతీయ కాంగ్రెస్ విషయనిర్ణాయకసంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

భారత అణుశక్తివిధానాన్ని మార్చేందుకై ప్రతిపాదించిన సవరణలను ఉపసంహరించుకోవడం జరిగింది. ఆ వెంటనే ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినందుకు సంఘం వారిని అభినందించారు.

ఈ చర్యద్వారా మనం శాంతిని పరిపూర్ణ హృదయంతో కోరుతున్నామని ప్రపంచానికి చాటి చూపినామన్నారు.

ఇక యుద్ధమే అంటూవస్తే అది అణ్వస్త్ర సమరమే అవుతుందని శాంతి, లేక అణుపంటి యుద్ధం—ఈ రెండింటిలో ఒకటి భారత్ ఎంచుకోవలసి వుంటుందన్నారు. శాంతికోరే నక్షంలో భారత్ ఎట్టిపాత్ర నిర్వహించవలెనో కూడా నిర్ణయించవలసి వుంటుందని చెప్పారు.

అణ్వస్త్రవ్యాప్తి మానవజాతి సర్వ వినాశానికే దారితీయగలదనడంలో సందేహం లేదన్నారు.

అధికార తీర్మానాన్ని ఆమోదించడంద్వారా "సౌభాగ్యానికే అణుశక్తి వినియోగం" అనే ప్రభుత్వలక్ష్యాన్ని బలపరిచారన్నమాట :

మొరార్జీ సమాధానం

తీర్మానంపై నాలుగుగంటలసేపు జరిగిన చర్చకు శ్రీ మొరార్జీదేశాయ్ సమాధానమిస్తూ మనసంస్కృతి అశయ ఆదర్శాలు ఆధారంచేసుకొనే అణుశక్తిని శాంతియుతకార్యాలకు వినియోగించాలనే విధానం రూపొందించబడిందన్నారు.

చైనానుంచి ఏదో ప్రమాదం మూలితమైనదిదా అని మనం సంపూర్ణనిరాయుధీకరణ, యుద్ధనిషేధ లక్ష్యాలమంచి దూరంకారాదన్నారు.

కొద్దియాటంబాంబులు పేల్చుకొనడంతో రక్షణ పటిమ వృద్ధిచెందిందనుకొనడం భ్రమ అని హెచ్చరించారు.

భారత పదాతిదళం పటిమను వృద్ధిచెయ్యడంద్వారా, సాధారణ అస్త్రాలతో చైనా దురాక్రమణను తొలగించగలమన్నారు.

ఏ కోణంలోచూచినా అణ్వాయుధం మనకు సహాయకారికాదని విశదపరిచారు.

పక్షరాజ్యసమితినుంచి ఇండోనేషియా ఉపసంహరించుకొన్నందుకు ఒక సవరణద్వారా విచారం వ్యక్తపరచడమైనది. సవరణ ఉద్దేశ్యాలతో తాను ఏకీభవిస్తున్నానని, అయితే దానిని అసలుతీర్మానంలో చేర్చడంవల్ల తీర్మాన స్వరూపమే మారిపోతుందని అన్నారు.

దానితోపాటు ఇతర సవరణలుకూడా ఉపసంహరించుకోబడినవి. ప్రభుత్వ అణుశక్తి విధానం మారాలనే శ్రీ బిభూతిమిశ్రా సవరణకూడా ఉపసంహరించుకోబడింది.

బ్యాంకులోకి చిరుతపులి

జామ్‌నగర్, జనవరి 8 : ఓఖాలోని సౌరాష్ట్ర స్టేట్‌బ్యాంకు కార్యాలయానికి చిరుతపులి ఒకటివచ్చింది. వచ్చిన దానిని చంపేలోగా ముగ్గురు ఉద్యోగులను గాయపరచింది.

బ్యాంకులోని ఉద్యోగులు,బ్యాంకుకు పనిమీదవచ్చినవారు అంతాకూడా భయభ్రాంతులై చిందర వందరగా పారిపోయారు. ఆ చిరుత ఆ కార్యాలయం అంతటా యథేచ్ఛవిహారంచేసింది.

అయితే అక్కడ వారిలో సనాయ మ్యాక్రిగల ఒకమనిషి, ఆ చిరుత ఒక ఖాళీగదిలో ప్రవేశించగానే, ఆ గది తలుపులు మూసి పోలీసులకు వర్తమానం పంపించారు. పోలీసులువచ్చి దాన్ని హతమార్చారు.

ఆ తర్వాత ఆ చిరుతపులి శవాన్ని ఓఖాపట్టణం అంతటా ఊరేగించారు. జనం తండోపతండాలుగా వచ్చి దాన్ని చూచారు.

'ప్రస్తుతానికి' శాంతి ప్రయోజనాలకే అణుశక్తి వాడకం

'భవిష్యత్తు' సంగతి చెప్పలేమని కాంగ్రెస్ విషయనిర్ణయసభలో ప్రధాని స్పష్టీకరణ

దుర్గాపూర్, జనవరి 8 : భారతదేశం ప్రస్తుతానికి అణుశక్తిని శాంతి ప్రయోజనాలకే వినియోగిస్తుందనీ, భవిష్యత్తులో ఏమి జరుగుతుందో చెప్పలేమనీ, పరిస్థితులు ఎట్లా వుంటాయో ఎవ్వరూ చెప్పలేరనీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

కాంగ్రెస్ మహాసభ విషయనిర్ణయసంఘం ప్రభుత్వ అణుశక్తి విధానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినవెంటనే ఉపన్యసిస్తూ శ్రీ లాల్ బహదూర్ ఇంకా ఇట్లా అన్నారు. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆంగీకరించినందుకు ఈ సంఘంవారిని నేను అభినందిస్తున్నాను. ఇది ఆత్యంతగర్వకారణమైనవిషయం. ఈవిధంగా చేయటంద్వారా మనం మన హృదయాంతరాలలో సైతం శాంతిని వాంఛిస్తున్నామని ప్రపంచానికి చాటుగల్గాము.

చైనా ఆటంబాంబును ప్రేల్చినప్పుడు, ఆటువంటిది మనకూ వుండాలని ఇక్కడి ప్రజలు భావించటం సహజమే, ప్రతీకారం చేయాలని వారి ఉద్దేశం, అది మానవ స్వభావం.

కాని మనం తెల్సుకోవలసింది మనం కోరేది శాంతియా, సమరమా—అని మరి సమరం అంటే అణ్వాయుధ సమరమే అనే విషయం విస్మరించరాదు. కాబట్టి మనం శాంతిని కోరేటట్లయితే, ఆ ఆశయసాధనకు మనదేశం ఏమీచేయాలనేది నిర్ణయించుకోవాలి. అణ్వాయుధవ్యాప్తి మానవాళి సర్వనాశనానికే దారితీస్తుందనటంలో నాకు ఎంతమాత్రం సందేహంలేదు. (పూర్వం)

దొపుడు ధనం

దుర్గాపూర్, జనవరి 8 : లెక్కకు రాకుండా దాపరికంలో వుంచబడిన ధనం యొక్కవిలువ దేశంలో చలామణీలో వున్న మొత్తం కరెన్సీకన్నా అధికంగా వుండివుండుందని సంయుక్త సదాచార సమితివారు అంచనా వేస్తున్నారు.

వీరు అఖిలభారత కాంగ్రెస్‌సంఘం సభ్యులకు ఒక పత్రికను పంపించారు. అందులో ఇట్లా పేర్కొన్నారు. "దేశంలో ప్రస్తుతం రు. 2500-2600 కోట్లు విలువ కల్గిన వజ్రమణులోవుంది. లెక్కకు రాని సంపద నిల్వలుగా ఖచ్చితంగా అంచనా వేయడం సాధ్యం కాకపోయినా, ఈ దాపుడు ధనం రు. 3400 కోట్లదాకా వుండివుండవచ్చునని అంచనా వేయవచ్చు. అది యథార్థానికి దూరం అయివుండదు.

"ఈ దాపుడుధనం అంతా దుబ్బుమానం లోనేదుంది. బంగారం, వెండి, వగైరాలు, ఆభరణాలు, రత్నాలు, పరిశీలనలో తెలియరాకుండా పెట్టిన పెట్టుబడులు, స్థిరాస్తులు, మొదలైన పద్దులు ఇది దాచబడి వుంచబడి వుండవచ్చు అనిపిస్తున్నది."

కాంగ్రెస్ సోషలిష్టు కార్యాచరణ సంఘటన

న్యూఢిల్లీ, జనవరి 8: దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభల సందర్భంలో జరుపుకుందామనుకున్న సోషలిస్టు కార్యాచరణ సంఘటనవారు రద్దు చేసుకున్నారు.

వారు ఈ పనిని దేశీయాంగమంత్రి శ్రీ నందా సలహాపై చేశారు.

తూర్పుపాక్‌లో

ఢాక్కా, జనవరి 8 : విజాన్—ఏ—ఇస్లామీ పక్షానికి చెందిన ప్రముఖవాయకుడు మౌలానా అతాహ అలీని నిన్న ప్రభుత్వం కిశోర్‌గంజ్‌లో అరెస్టుచేసింది.

ఈయనవయస్సు 70 సిల్లు : విజాన్ — ఏ ఇస్లామీ సంయుక్త ప్రతిపక్షంలో చేరిన పక్షం.

ఇంకా ఇతర ప్రతిపక్షాలకు చెందిన సభ్యులను కూడా మరో 11 మందిని ప్రభుత్వం బారిపాల్‌లో నిర్బంధంలోకి తీసుకున్నట్లు పత్రికలలో వెడుతున్నవార్తలనుబట్టి తెలుస్తున్నది.

సమితి సంస్థల సహాయం: ఇండోనేషియా నిరాకరణ

సభ్యత్వం పూర్తిగా వదులుకున్నట్లు డా॥ సుకర్ణో ప్రకటన

లండన్, జనవరి 8 :

ఇండోనేషియాకు ఇంక ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం లేదని, అందువల్ల తమ దేశంలో పనిచేస్తున్న యునెస్కోవంటి సమితి సంస్థల సహాయం ఇంక అక్కరలేదని ఇండోనేషియా అధ్యక్షుడు శ్రీ సుకర్ణో నిన్నరాత్రి ప్రకటించినట్టు జకార్తా రేడియో తెలియచేసింది.

విదేశీ సైనిక స్థావరంనుగూర్చి అక్టోబరు తెలియచేయటానికి జకర్తాలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఇండోనేషియా మలేసియాపై దండయాత్రను కొనసాగిస్తుందని ఆయన చెప్పారు.

సమితినుండి వైదొలగటానికి తాము చేసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని అనేక దేశాలవద్దనుండి తమకు విజ్ఞప్తులు అందాయని, కాని తామే నిర్ణయానికి నిలబడి ఉంటామని, దీని అర్థం ఇండోనేషియా సమితితో సర్వసంబంధాలను త్రెంచుకుంటుందని ఆయన తెల్పారు.

ఈ నిర్ణయంవల్ల కొన్నిచిక్కులుసంప్రాప్తమౌతాయని, కాని ఈ చిక్కులను దాటుకున్నప్పుడే ఇండోనేషియా గొప్పదేశంగా నిలబడగలదని ఆయన చెప్పారు.

సుకర్ణో తమ ప్రసంగంలో సమితి సంస్థలను వేళాకోళంచేశారు. "యూనిసెఫ్' సమితి? పాలపిండి. మనకు అది అక్కరలేదు. నాకు "కస్సావా" అంటే ఇష్టం. యునెస్కోఅంటే ఏమిటి? ఆనందస్థ సహాయంతో నిమిత్తం లేకుండానే దేశంలో అవిద్యను తొలగించుకున్నాము. ప్రపంచ ఆహారసంస్థ ఏమిటి? ఆనందస్థ సహాయంలేకుండా దేశంలో వంటలు బాగా పండించుకున్నాము" అన్నారు.

ఇక శుక్రవారినుంచి ఇండోనేషియాలో సమితి సభ్యత్వంఅంటూవున్న రాజ్యంకాదని. సమితిలాలూకు ఇతర సంస్థలతోంచికూడా ఇండోనేషియా విచ్ఛిన్నమైందని ఆయన విశదం చేశారు.

"ఈ విచ్ఛిన్నయాన్ని మార్చుకోవలసిందని చాలదేశాలు కోరాయి. ఆదేశాలకు ధన్యవాదం. అయితే ఈ నిర్ణయానికి తిరుగులేదు" అన్నారు.

ఇప్పుడు మనంఛేసినవని 'వాకౌట్' కాదు. సంపూర్ణమైన విచ్ఛిన్నత" అనికూడా ఆయన చెప్పారు.

ఈ నిర్ణయాన్ని ఇండోనేషియన్‌లు సమర్థించినందుకు ఆయన వారిని అభినందించారు. "ఇండోనేషియా సమితికి విరోధంగాను బాధ్యతపడిలేదు. ఆ బాధ్యతలను పాలించవలసిన అవసరం ఇండోనేషియాకు లేదు. ఇప్పుడు మనం మనకాళ్లమీద నిలబడుతున్నాము. ఇది మనకు లాభంఅన్న విషయాన్ని గమనించడం అవసరం" అన్నారు.

అమెరికాలో రష్యా గూఢచారి అరెస్టు

వాషింగ్టన్, జనవరి 8: నిన్నటికన్యూయార్కు వాసిని అరెస్టుచేశారని రష్యాకు వేగుతనం జరిపినట్టు ఆయనపై నేరారోపణ కావింపబడిందని, ఈ కేసులో సంబంధం ఉన్న రష్యా దౌత్య ఉద్యోగినొకరినిన్నదేశం పంపించివేయటానికి అమెరికా ఉత్తర్వు చేసిందని ఇక్కడ ప్రకటింపబడింది.

ఇక్కడ రష్యా దౌత్య కార్యాలయంలో సమాచార సలహాదారుగా ఉన్న శ్రీ బోరిస్ వి. కాల్పోవిట్స్ 1959 లో సమితిలో దుబాసీగా పనిచేస్తున్నప్పుడు గూఢచారిగా పనిచేశారని అమెరికా విదేశాంగశాఖ తెల్పింది. రాబర్ట్ ఏస్. థాంప్సన్ సాగించిన గూఢచార సమరలో ఈయనకు సంబంధం ఉన్నట్టు పోల్కొనబడింది.

విమానబలంలో పనిచేసిఉన్న థాంప్సన్ సమితిలో పనిచేసిన రష్యన్ ఫెడోర్ కుడష్కియన్, మరికొంతమందితో చేరి రష్యాతరఫున వేగుతనం జరిపారని దర్యాప్తుసంస్థ డైరక్టరు శ్రీ జె. ఎడ్గార్‌హూవర్ తెల్పారు.

నిరాయుధీకరణపై అమెరికా, రష్యాచర్చలు

వాషింగ్టన్, జనవరి 8: నిరాయుధీకరణ వ్యవహారాలలో సోవియట్ ప్రతినిధి అయిన సెమ్యాన్ సారిస్కీనే అమెరికా నిరాయుధీకరణ శాఖ ప్రధానాధికారి అయిన విలియంఫాస్టర్‌తో మొన్న రెండుగంటలసేపు చర్చించివచ్చినట్లు అధికారులు నిన్న ఇక్కడ వెల్లడించారు. ఈ చర్చలు జరగనున్నట్టు ముందుగా అధికార ప్రకటన ఏమీలేదు.

ఆయుధాల అదుపు, నిరాయుధీకరణ ప్రతిపాదనలు, సమస్యలను స్థూలంగా వారు సమీక్షించారు.

ముఖ్యమంత్రి భార్యకు ప్రమాదం

దుర్గాపూర్‌నుంచి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాక

హైదరాబాద్, జనవరి 8 : ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారి భార్య శ్రీమతి కాసురాఘవమ్మ మొన్న సాయంత్రం ఆమె పుట్టిల్లు చిరుమామిళ్ళలో లంచ్‌గారిలోను, బంధువులతోను సెలవులకై వెడుతున్నప్పుడు జారిపడినందున ఎడమ మంజేయి ఎముక విరిగింది. వెంటనే గుంటూరు ఆస్పత్రిలో చికిత్సచేశారు.

నిన్నరాత్రి శ్రీ రాఘవమ్మ హైదరాబాద్ వచ్చారు. పలువురు ఆప్తులు ఆమెను కుశల ప్రశ్నలు చేశారు. ముఖ్యమంత్రి ఇవాళరాత్రికి దుర్గాపూర్‌నుంచి మద్రాస్‌మీదుగా హైదరాబాద్ చేరుతున్నారు.

మద్రాసుకు రాక

మద్రాసు, జనవరి 8: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కామ బ్రహ్మానందరెడ్డి ఇవాళ మధ్యాహ్నము సినూనలో కలకత్తా నుంచి ఇక్కడికి వచ్చారు. మరల వెంటనే శాయంత్రం బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్లారు.

మలయాలోజకర్తా సేనల ప్రవేశం

దిగినవారికోసం మలేసియా భద్రతాదళాల అన్వేషణ

సింగపూర్, జనవరి 8!

మలయా దక్షిణప్రాంతంలో ఇండోనేషియా సాయుధబలాలు నేడు ఉదయం ప్రవేశించాయన్న విషయంపై మలేసియా రక్షణదళాలు అన్వేషణ జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాల వారు వెల్లడించారు.

మలయాద్వీపకల్పం దక్షిణ అగ్రమైన టాన్ జాంగ్ బోయ్ సమీపంలో ఇండోనేషియన్ దళాలు పచ్చి దిగినట్టుగా ఆ వర్గాలవారు పేర్కొంటున్నారు.

సాయుధులైన 20 మంది ఇండోనేషియన్ల బృందం మలయాతీరంలో దిగినట్టు తెలుస్తున్నది.

సమితి సహాయానికి మలేషియా అభ్యర్థన

ఈ ఏడాది ఇండోనేషియా మలేసియాపై ఇంకా ఎక్కువ విస్తృతమైన దాడులను జరుపుతుందని భావిస్తున్నట్టు మలేసియా ముఖ్యప్రతినిధి శ్రీ రాధాకృష్ణ రమణి భద్రతా మండలికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారని న్యూయార్కునుండి వార్తవచ్చింది. అటువంటి సందర్భంలో మలేసియా వెంటనే సమితి సహాయాన్ని అభ్యర్థిస్తుందనిఆయనవెల్లారు.

ఇండోనేషియా ఆగ్నేయ ఆసియాలోకెల్ల పెద్దదైన సాయుధబలాలతో మలేసియాను ఎదుర్కొంటున్నదని లండన్‌లోని యుద్ధవ్యూహాల పరిశీలనాసంస్థ తెలియజేసింది. ఈ సాయుధబలాల్లో 60,000 మంది పారాట్రూపర్లతోపాటు 4,12,000 మంది అధికారులు, సైనికులు ఉన్నారని తెలుస్తున్నది.

బ్రిటన్ మలేసియాకు సైనికబలాలను పంపటంతో ఇండోనేషియాకు సామ్రాజ్యవాదులు, వలసవాదులు, కొత్తరకం వలసవాదుల ప్రమాదం హెచ్చిందని జకర్తాలో ఇండోనేషియా సమాచారశాఖ ప్రకటించినట్లు నిన్న అంటారా వార్తాసంస్థ తెలియజేసింది. ఇండోనేషియాను బలవంతంగా జయించటానికి బ్రిటన్, మలేసియా ఎత్తులువేస్తున్నాయని ఈ ప్రకటనలో ఆరోపించబడింది.

మలేసియా సరిహద్దువున్న ప్రాంతాలలో ఇండోనేషియా పోలీసులు దొంగచాటువుల వేట వేటను అరికట్టేచర్యలను ఎక్కువచేశారని. 238 మందిని అరెస్టుచేశారని 'అంటారా' వార్తాసంస్థ తెల్పింది.

కాంగ్రెస్‌నగర్‌లో ఖడ్గధారుల అరెస్టు

దుర్గాపూర్, జనవరి 8 :

కత్తులు పట్టుకుని తిరుగుతున్నందుకు ఇద్దరిని, డబ్బు దొంగిలించటానికి యత్నించినందుకు మరో ముగ్గురిని పోలీసులు నిన్న యిక్కడ అరెస్టుచేశారు.

విషయనిర్ణయసభ జరుగుతూ ఉన్నప్పుడు ఏ. ఐ. సీ. సీ. మందిర సమీపంలో ఇద్దరువ్యక్తులు అనుమానాస్పదకరమైన పరిస్థితులలో తిరుగాడుతున్నారని, వారి దుస్తులలో కత్తులు దాచికాయని పోలీసులు చెప్పారు.

కాంగ్రెసు పారిశ్రామిక ప్రదర్శనంలో ముగ్గురు వ్యక్తులు ఒకస్టాల్ వద్ద డబ్బు దొంగిలించటానికి ప్రయత్నించగా పోలీసులు వారిని పట్టుకున్నారు.

సింగపూర్‌లో చిన్నబోట్ల సంచారంపై కర్ఫ్యూ

మొన్న సింగపూర్‌లో లైబీరియా ఫ్రైటర్‌పై బాంబువేయబడిన ఫలితంగా భద్రతా అధికారులు చీకటివేళల్లో సింగపూర్ నౌకాశ్రయంలో చిన్నబోట్లు ప్రయాణం చేయకుండా నిషేధిస్తూ కర్ఫ్యూను విధించారు. కర్ఫ్యూ నేటిరాత్రినుండి అమలులోకివస్తుంది.

ఈ ఫ్రైటర్‌పై జరిగిన దాడిలో ఉపయోగింపబడిన ఇండోనేషియా బోటు మా బ్రిటిష్ మైన్‌స్వీపర్ 'విక్స్టన్' స్వాధీనం చేసుకున్నదని, బోటులోని ఒక వ్యక్తిని పట్టుకున్నారని, ఇంకొకరు కనబడటంలేదని అతడు నీటిమునిగి మరణించివుంటాడని భావిస్తున్నారని మలేసియా ప్రభుత్వప్రకటన తెల్పింది.

తీరానికి మచూరు మైలున్నరదూరంలో ఉన్నప్పుడు ప్రేలుడు జరిగిన ఫలితంగా ఫ్రైటర్ కొద్దిగా దెబ్బతిన్నదని, ఇద్దరు ఇండోనేషియన్లు ఈ ప్రేలుడు సాధనాన్ని అక్కడ పెట్టారని ప్రకటన తెల్పింది.

బ్రిటిష్ సైనికమంత్రి శ్రీ ఫ్రెడరిక్ ముల్లీ క్వాలాంపూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇండోనేషియాకు హెచ్చరిక చేశారు.

బ్రిటన్ లేబర్ ప్రభుత్వం మాయజోకు తూర్పుదిక్కునవున్న ప్రాంతంలో అంతకు ముందు కన్సర్వేటివ్ ప్రభుత్వం అనుసరించిన సామ్రాజ్యవాదపు విధానాన్నే అనుసరిస్తున్నదని రష్యా ప్రభుత్వ వార్తాపత్రిక 'ఇజ్వెస్తియా' వ్రాసినట్టు మాస్కోనుండి వార్తవచ్చింది. మలేసియా ప్రాంతానికి బ్రిటన్ సైనికదళాలు, యుద్ధనౌకలు, విమానాలను పంపటాన్ని ఈ పత్రిక విమర్శించింది.

ధనస్వామ్య నియంతృత్వ స్థాపనకు యత్నాలు

భారత గుత్తపెట్టుబడిదారులపై "ప్రావ్దా" పత్రిక ఆరోపణ

మాస్కో, జనవరి 8 : భారతదేశంలో గుత్తవ్యాపారవర్గాల బలం పెంపొందుతున్నదని నిశితంగా విమర్శిస్తూ, ఈ గుత్తవ్యాపారశక్తులు దేశ ఖనిజ విధానాన్ని భగ్నంచేసి, ప్రభుత్వాధికారం చేజిక్కించుకొని, "ధనస్వామ్య నియంత్యత్వాన్ని" నెలకొల్పడానికి యత్నించడంలేదా అని భారతప్రజానీకం ప్రశ్నిస్తున్నట్టు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ అధికారపత్రిక "ప్రవదా" నిన్న ప్రకటించింది.

భారతదేశంలోని "అభివృద్ధి నిరోధకశక్తులపై" సోవియట్ పత్రికలు ఇంత నిశితంగా విమర్శించడానికి ఇటీవలకాలంలో ఇదే ప్రథమమని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ పత్రిక న్యూఢిల్లీ విలేఖరి రచించిన వ్యాసంగా పేర్కొనబడుచున్నా, అందులోని అభిప్రాయాలు సోవియట్ కమ్యూనిస్టుపార్టి నైఖరినే వ్యక్తపరుస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

"భారతదేశం ఆశలు సమస్యలు" అనే శీర్షికతో ప్రచురితమైన ఈవ్యాసంలో, భారత అతివాద కమ్యూనిస్టుల అరెస్టులను ప్రస్తావించకపోయినప్పటికీ, "అధికారవర్గాలవారు భారతపెట్టుబడిదారులను సంతృప్తిపరచే విధానాన్ని అనుసరిస్తున్నాయని" అన్యాపదేశంగా పేర్కొనడం జరిగింది.

స్వాతంత్ర్యప్రాప్తి అనంతరం, రష్యానాయకత్వాలకు సోషలిస్టుదేశాల సహాయంతో భారతదేశం అర్థికరంగంలో అభివృద్ధి సాధించిందనీ, భారీపరిశ్రమల ప్రాతిపదికను వెలకొల్పుదనీ, అయితే ఇప్పటి అధికారవర్గాలు జాతీయ "పెట్టుబడిదారవర్గాన్నే" బలపరుస్తున్నాయని ఈ వ్యాసం పేర్కొంటున్నది.

ప్రభుత్వరంగాన్ని, ప్రణాళికలను బలహీనపరచి "మన అభివృద్ధిలో మెలిగేలా చేయడానికే" భారతదేశంలోని గుత్తపెట్టుబడిదారవర్గాలు యత్నిస్తున్నామనీ, వారు తమ అక్రమవ్యాపారాన్ని, బ్లాక్‌మార్కెట్ కార్యకలాపాలను విస్తృతంచేసుకొని, ప్రభుత్వాధికారులకు ద్రవ్యాసమూపి లోబరచుకొని, శాసనాలు సవ్యంగా అమలు జరగకుండా వమ్ము చేస్తున్నాయనీ, వాటికి వక్రభాష్యాలు చెబుతున్నారనీ వ్యాసం పేర్కొన్నది.

తృతీయప్రణాళికా లక్ష్యంకన్నా తక్కువ అభివృద్ధి సాధ్యపడిందనీ, ధరలు విపరీతంగా పెరిగి శ్రామికవర్గం ఇక్కట్లపాలైనదనీ, తీవ్ర అసంతృప్తి ప్రబలినదనీ "అభివృద్ధి నిరోధకులు ఈ అసంతృప్తిని ఉపయోగించుకొని దృఢమైన ప్రభుత్వంపీఠిట ధనస్వామ్య నియంత్యత్వస్థాపనకు యత్నిస్తున్నారు" అని వ్యాసం పేర్కొన్నది.

భారత కమ్యూనిస్టుపార్టీ ఇటీవల అందోళనలోధ్యమాలను, ఇటీవలివారి మహాసభ తీర్మానాలను ఈ వ్యాసం ప్రశంసించింది.

గుప్తధనం పత్తాకనుగొనేందుకు కొత్త విభాగం

బొంబాయి, జనవరి 7: గుప్తధనం తరలర అన్నులపత్తా కనుగొనే ప్రయత్నంలో భాగంగా హుండీ నిర్వాహకులు, దళారీలకు సంబంధించిన వ్యవహారం చూసేందుకు ఒక ప్రత్యేక రాబడిపన్ను విభాగాన్ని ఇక్కడ నిర్వాహకులు చేస్తున్నారు. ఈ విభాగం 11—వ తేదీనుండీ పని చేస్తుంది.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 17 న రాష్ట్రపతిచే ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 8 : ఫిబ్రవరి 17 న రాష్ట్రపతి పార్లమెంటు బడ్జెటుసమావేశాన్ని ప్రారంభిస్తారు. పార్లమెంటు సమష్టి సమావేశం రాష్ట్రపతి ప్రసంగంతో ప్రారంభమౌతుంది.

ఈ సమావేశంలో లోక్‌సభ 12 వారాలపాటు ప్రభుత్వం కేంద్రబడ్జెట్‌ను చర్చించడం, ఆమోదించడం మొదలైన పనులను నిర్వహిస్తుంది. ఇదిగాక కొన్ని ముఖ్యమైన బిల్లులుకూడా చర్చకురావచ్చు.

దుర్గాపూర్ ఎరువుల ఫ్యాక్టరీ

ప్రధానిచే శంకుస్థాపన

దుర్గాపూర్, జనవరి 8 : ఆహారోత్పత్తిలో ఇంచుమించు స్వయంసమృద్ధిని సాధించినప్పుడే దేశ ఆర్థికవ్యవస్థ స్థిమితపడుతుందని ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

ప్రభుత్వ యాజమాన్యాన 36 కోట్ల రూపాయల ఖర్చుతో ఇక్కడ నెలకొల్పబడనున్న ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ఫ్యాక్టరీకి బెంగాల్ ప్రభుత్వం నెయ్యి ఏకరాలన్నదాన్ని ఉచితంగా ఇచ్చింది.

ప్రస్తుతం మనదేశం అహారధాన్యాల దిగుమతిపై అధికంగా ఆధారపడుతోంది కనుక అత్యవసరమైన దేమిటంటే అహారోత్పత్తిని అధికంచేసుకోవటం. ఇందుకు కలసిన ఎరువులు కావాలంటే ఇటువంటి ఫ్యాక్టరీలు అవసరం. అని ప్రధాని అన్నారు.

హెరాల్డ్ విల్సన్ ప్రకటన

లండన్, జనవరి 8: బ్రిటిష్ మంత్రివర్గం కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ఏర్పాటుచేయాలని బ్రిటన్ సంప్రదింపులు జరపవలసి ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్నరాత్రి ప్రకటించారు.

ఈ ప్రతిపాదనపట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవడానికి యత్నిస్తున్నట్టు కూడా ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో కాంగ్రెస్ శాఖ ఏర్పాటు

నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థనకు కార్యవర్గం ఏకగ్రీవామోదం

కాంగ్రెస్‌నగర్ (దుర్గాపూర్), జనవరి 8:

భారత జాతీయ కాంగ్రెస్ శాఖను జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో నెలకొల్పడానికి కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిర్ణయం తీసుకొన్నది.

కాంగ్రెస్‌సంస్థ కార్యకలాపాలను జమ్మూ, కాశ్మీర్‌రాష్ట్రానికి విస్తరింపచేయవలసిందన్న నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థనపై 30నిముషాలసేపు చర్చించిన అనంతరంపై నిర్ణయంతోఊడిన తీర్మానాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఏ.ఐ.సి.సి. రాసున్న సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించారు. పార్టీ నియమావళిలో అత్యవసరమైన సవరణలుచేసే నిమిత్తం ప్రవేశపెట్టడం జరుగుతుంది.

బార్‌కవున్సిల్ భవనం

హైదరాబాద్, జనవరి 8: భారత అటార్నీ జనరల్ భారత బార్ కవున్సిల్ అధ్యక్షుడు శ్రీ సి. కె. దఫ్తారీ జనవరి 9 తేదీ సా. 4—30లకు హైకోర్టు ఆవరణలో బార్ కవున్సిల్ భవనానికి ప్రారంభోత్సవంచేస్తారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు వుత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

నెహ్రూ స్మారక నిధికి ఘనంగా విరాళాలు

కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 6: జవాహర్‌లాల్ నెహ్రూ స్మారక నిధి ఉదారంగా విరాళాలు సమకూరేటట్లు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, కాంగ్రెస్ కార్యవర్గం నేడు తీర్మానం చేసింది.

ఈ విరాళాలు సమకూరుచేసే నిమిత్తం ప్రతిరాష్ట్రం, కేంద్రపాలితప్రాంతాలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రులను కోరటానికి కూడా కార్యవర్గం నిశ్చయించింది.

ఈ నిధులన్నీ కార్యవర్గం చేసిన తీర్మానం ఇట్లా పేర్కొంటోంది: జవాహర్‌లాల్ నెహ్రూ అన్నిటికంటే ప్రియమైన ఆశయాలైన స్వాతంత్ర్యం, శాంతి, న్యాయబద్ధమైన శ్రేయోభిలాష వ్యవస్థ కోసం వారు చేసిన కృషిలో ఆయన స్మృతి సుస్థిరమైనదిగా ఉంటుంది. మన జీవితాన్ని, కృషికి అంకితంగా ఆయన పెట్టుకొన్న సిద్ధాంతాలు, ఆదే ఉన్నత ఆశయాలకోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన అపర్యాప్త రచనలలో నిక్షిప్తమై ఉన్నాయి. ఆయన ఆశయ సిద్ధాంతాలనుఅనుసరించటం అయిన అంగీకారాలలో నడవడం కంటే మేలైన స్మృతిచిహ్నాన్నేదీ ఆయనకు మరణం నిర్మించలేదు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రపతి నిధి నిర్వాహకులు, రాధాకృష్ణన్, మన ప్రియతమ నాయకుని స్మృతికి సముచితరీతిని శాశ్వత రూపమిచ్చేందు నిమిత్తం ఒక నిధికోసం విజ్ఞప్తిచేస్తున్నారు. ఆ నిధి ఉదారంగా విరాళాలిచ్చి, జవాహర్‌లాల్ నెహ్రూకు అత్యంత ప్రియమైన ఆశయాలపూ కార్యకలాపాలనూ ప్రచారంచేసి కొనసాగించేందుకూ, న్యాయబద్ధము, స్వయం పోషకము, ప్రజాస్వామికము అయిన సామ్యవాద భారతదేశం నెలకొనాలన్న ఆయనకల శీఘ్రమేపరిణమించేటట్లూ చేసేందుకూ తోడ్పడవలసిందని ఈ కాంగ్రెస్ దేశప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నది.

సాంస్కృతిక వికాసానికి సార్వత్రిక కృషి

వివేకానంద కళాపరిషత్‌లో మంత్రి అప్పారావు సలహా

హైదరాబాద్, జనవరి 7: ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ మేకా రంగయ్యప్పారావు శ్రీ వివేకానంద కళాపరిషత్ ద్వితీయ వార్షికోత్సవానికి జూరుగు మహాదేవి హాల్లో సోమవారంనాడు అధ్యక్షత వహిస్తూ సంఘంలో సంస్కృతి వికాసానికి అంతా పాటుపడాలనీ కులమత భేదములను పాటించక ఆర్థికముగా వెనుకబడిన వారినందరినీ ప్రోత్సహించాలని అన్నారు.

పరిషత్ కార్యదర్శి శ్రీ పి. బి. అన్నపూర్ణ వార్షిక నివేదికను సమర్పించారు. శ్రీ పి. కృష్ణమూర్తి శాస్త్రి భారత జ్ఞానజ్యోతి ప్రసంగానికి ప్రసరింపచేసిన వివేకానందునికి జోహార్లు అర్పించారు. శ్రీ వారణాసి వెంకట సుబ్బారావు లలితకళల అభివృద్ధివిగూర్చి మాట్లాడారు. శ్రీ జి. అమరనాథశాస్త్రి ప్రాచీనకవుల రచనా మహత్తునుగూర్చి, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి సంస్కృతభాష యొక్క గొప్పతనాన్నిగూర్చి ప్రసంగించారు.

ప్రతివాది భయంకర శ్రీ వేదాంతాచార్యుల వారిని పరిషత్‌వారు సన్మానించారు. మహబూబ్ కళాశాల బహుభాషాధ్యక్ష సాధక పాఠశాల ఉపాధ్యాయ బృందమువారు వారికి రు 116 లను బహూకరించారు. శ్రీ శ్రీనివాసాచారి, మురళీధర్ శ్రీ వేదాంతాచార్యులగారి కవిత్వ ప్రశస్తి చేశారు.

శ్రీ వేదాంతాచారి ఉచితరీతిన సమాధానము ఇచ్చారు. పరిషత్కక్షాన జరిగిన సంగీత వక్తృత్వ పోటీలో నెగ్గినవారికి బహుమతులు ఇచ్చారు.

శ్రీ సత్యనాథ్ వందనాలు తెలిపారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, జనవరి 7: మార్చి వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31.85
ముగింపు ధర	31.89

మదరాసు రేవులో "ఐఎన్ఎస్. దర్శక్"

ఆధునిక యంత్ర పరికరాలు అమర్చిన సర్వే నౌక

మదరాసు, జనవరి 6: ఎన్నడో 50-60 సంవత్సరాల క్రిందట సర్వేచేయబడిన మన సముద్రతీరపు సరిహద్దులనూ, అవసరమైన మార్గాలలో తిరిగి సర్వే చేయవలసిన అవసరం దృష్ట్యా, విశాఖపట్నంవద్దగల హిందూస్థాన్ నౌకా నిర్మాణకేంద్రంలో అత్యంత నవీనమైన యంత్రపరికరాలు అమర్చి పరిశీలించబడిన "ఐఎన్ఎస్ దర్శక్" కు డిశంబర్ 28 న ప్రారంభోత్సవం జరిగిందని ఈ సర్వే నౌక కెప్టెన్ డి. సి. కపూర్ తెలియజేశారు.

ఇంతకుముందున్న సర్వే నౌకలు మూడూ— "ఐఎన్ఎస్ ఎన్‌వెస్టిగేటర్", "ఐఎన్ఎస్. సర్వెజ్", "ఐఎన్.ఎ. ఫ్. జముస", "ఫ్లిగెట్" నౌకలు, సర్వేపనికి అనువుగా మార్చి తయారైనవన్నారు.

ఈ నౌక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ భూషన్ ఆధ్వర్యంలో పత్రికా ప్రతినిధులకు, నౌకలోని వివిధ భాగాలను చూపించారు.

నౌకాధ్యక్ష— భారత్‌వీర్. గత సంవత్సరం తిరువొతి యూర్‌వద్ద మునిగిపోయిన స్థలాన్ని సర్వేచేసినార్టు—పటాన్నియారుచేసేనిమిత్తం జనవరి 2న ఈనౌక మద్రాసుపోర్టుకువచ్చినట్లు ఆయన తెలిపారు. దాదాపు పదిసంవత్సరాలక్రిందట కెప్టెన్ కపూర్ తయారుచేసిన కొన్ని సర్వేపటాలను లిఫ్టినెంట్ కమాండర్ భూషన్ వివరించి చెప్పారు. బంగాళాఖాతపు పటంలోని వివిధ సర్వేమార్గాలలో ఎరుపు-రంగూ మార్గంగూడా ఉంది.

ఒక నిర్దిష్టప్రదేశంలో ధ్వనిరేఖ తరంగాలను సముద్రజలాల్లోకి పంపినప్పుడు పైన యంత్రాలమీద నమోదు అయ్యే గ్రాఫ్ చిత్రరూపకమైన వివరాలనుబట్టి ఆ ప్రదేశంలోని లోతును గుణిస్తారు.

ఈ నౌకమీద రెండు లాంచీలు, మూడు మోటారుబోట్లు, కొన్ని చిన్న చిన్న పడవల తోపాటు ఒక హెలికాప్టర్‌కుగూడా తావుంది. ఈ హెలికాప్టరు ఆకాశంనుంచి ఒకే పరువలో పాటోయితియటానికి ఉపయోగిస్తుంది. అయితే 'దర్శక్'కు ప్రస్తుతం హెలికాప్టర్ యింకా అమరలేదు.

పడిపన్నుల ఎరువును ఎత్తగల ఒక పెద్ద క్రేనుగూడా ఈ నౌకమీద అమర్చబడి ఉంది.

కొద్దిపాటి విస్తీర్ణాన్ని సర్వేచేయటానికి లోగడ కొన్నిమాసాలు పడుతూ వచ్చే దనీ ఇప్పుడు రాడార్ ఎలక్ట్రానిక్ మొదలైన ఆధునిక యాంత్రిక ప్రక్రియలు అమరిఉన్న ఈ 2500 టన్నుల 'దర్శక్' నౌక ఈ పనిని మరింత శీఘ్రంగాముగించగలదనీ కెప్టెన్ కపూర్ చెప్పారు.

ఈ నౌక కొద్దిరోజుల్లో బొంబాయి చేరుకొని అక్కడినుంచి కాంబేవద్ద జరుగుతున్న సర్వే కార్యక్రమంలో పాల్గొంటుంది.

ఈనౌకలు తయారుచేసే సర్వే పటాలను డెహ్రాడూన్‌లోని నౌకాజలం శాఖలోకు కార్యాలయం ప్రచురిస్తుంది. ఈ సమాచారం నావికులకు నౌకా సంస్థలకు ఉపయోగిస్తుంది.

కపిలేశ్వరపురం సమితి తీర్మానం

కపిలేశ్వరపురం, జనవరి 5: కపిలేశ్వరపురంవద్ద బరాజ్ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగాను, తాటిపూడి పంపింగ్ పథకమును మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వమును కోరుటకు కపిలేశ్వరపురం పంచాయతీసమితి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఇటీవల జరిగిన యీ సమావేశానికి చైర్మన్ శ్రీమతి రాజేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. 76 మంది సభ్యులకుగాను 52 మంది హాజరయ్యారు. రు 29,99,720 అంచేరకు 1965-66 సంవత్సరపు బడ్జెట్‌ను, 1964-65 సంవత్సరానికి మార్చబడిన బడ్జెట్‌ను సమావేశం ఆమోదించింది.

మంచినీటిపథకాలు, నక్కా మురుగుకాల్వలు, కక్కసు దొడ్డకు గాను పంచాయతీలకు గ్రాంట్లుగా మంజూరుచేసే నిమిత్తము రు 132000 లు కేటాయించడమైనది. రు 9485194 లు ఖర్చుకాగల, బ్లాకుకుగాను తయారుచేసిన చతుర్థ పంచవర్ష ప్రణాళికను కూడా కపిలేశ్వరపురం సమితి ఆమోదించింది.

క్రీడారంగం

జాతీయ టెన్నిస్ పోటీలకు ఆంధ్రజట్టు ఎన్నిక

హైదరాబాద్, జనవరి 7: జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనగల ఆంధ్ర బృందానికి నాయకుడుగా భారత డేవిస్ కప్ ఆటగాడు శ్రీ ఎస్. పి. మిశ్రాను ఆంధ్ర- ప్రదేశ్ లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఎన్నుకొన్నది.

ఆంధ్ర బృందంలో యింకా ఎస్. ఎస్. మిశ్రా, కె. గోపాలరావు (పరిసారావుపేట) వుండగలరు.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా అంతర్విశ్వవిద్యాలయ టెన్నిస్ పోటీలో ఉస్మానియా తంపున పోటీ చెయ్యవలసివున్నందువల బహుశా ఈ రెండు జాతీయపోటీలకు రాలేకపోవచ్చు.

బాలుర పోటీలో టి. సత్యనారాయణ, ఎస్. శ్రీ నివాసరావు పాల్గొంటారు.

జనవరి తొమ్మిదో తేదీనుంచి న్యూఢిల్లీలోని జింఖానాక్లబ్ కోర్టులో జాతీయ పోటీలు జరుగుతవి.

గణ్యస్థానాల వివరం

జాతీయ పోటీలలో సింగిల్స్ న్యూపీలలో పాల్గొనేవారికి క్రింది గణ్యస్థానాలు నిర్ణయమైనవి:

(1) ఆర్. కృష్ణన్ 2) ఎస్. ఎఫ్. ముల్లిగన్ (ఆస్ట్రేలియా) (3) ఎస్. జి. కింగ్‌స్టన్ (బిటన్) (4) ఆర్. ఎ. జె. పెటిట్ (ఆస్ట్రేలియా) (5) జె. ఫ్లురీస్ (6) పి. లాల్ (7) నరేష్‌కుమార్ (8) ఎస్ పి. మిశ్రా.

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త రికార్డు

ఎం. ఎల్. ఘోష్ ప్రజ్ఞ

న్యూఢిల్లీ, జనవరి 7: నేడిక్కడ సాయుధ బలాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలో ఒలింపిక్ ప్రతినిధి నౌకాదళాధ్యక్షుడు ఎమ్. ఎల్. ఘోష్ సెంటర్ వెయిట్ తరగతిలో పాల్గొంటూ మూడు రీతులను కలిపి 760 పౌనుల బరువు ఎత్తి కొత్త జాతీయ ప్రమాణం స్థాపించారు.

ప్రెస్‌రీతిలో 240 పౌనులుఎత్తి ఆసియా రికార్డును అధిగమించారు.

సింహళం క్రికెట్ జట్టు క్లిష్టస్థితి

బొంబాయి, జన 8: నేడిక్కడ బొంబాయి సింహళం (క్రికెట్ జట్టులకు పోటీ ప్రారంభం కాగా 'టాస్' గెలుచుకోలేకపోయిన శ్రీలంక మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించి 'లంచ్' వేళకు 62 పరుగులకే నాలుగు వికెట్లు పోగొట్టుకొన్నది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 8: "కె. జయప్రకాశ్ రావు అండ్ కంపెనీ" ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	95/100
2. దస్తి జొన్నలు	68/74
3. పచ్చ జొన్నలు	56/66
4. సమువు	148/168
5. కందులు	106/117.75
6. ఎర్రకందులు (విన్నవి)	102/106
7. పెసలు	100/105
8. మినుములు	70/71.00
9. అంకలు	
10. తవగలు	150/155
11. ఉలవలు	55/56
12. తెల్లనువ్వు	52/75
13. నిల్లి	150/230
14. చింతపండు	80/115
15. ఉల్లిగడ్డ	25/32.00
16 గోధుమలు	165/166
17. పెసలు	148.00
18. మినుములు	
19. కుసుమలు	90/91
20. నువులు	150/195
21. జలాతి పలుకు చివ్వది	100/108
22. జలాతి పప్పు పెద్దది	140/144
23. ఆముదాలు	85/88
24. వతి గింజలు	48/70
25. మంచిమాని	24.00
26. పెద్ద కందిపప్పు	
27. చిన్న కందిపప్పు	
28. మినపపప్పు	
29. పెసరపప్పు	
30. శనగపప్పు	
31. నీరిశనగపప్పు	150.00
32. అంక పప్పు	
33. ధనియాలు	115/210
34. జలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, జనవరి 8: నమ్మదాల రామయ్యగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, పిద్దియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 263—00
2. వెండి 10 గ్రాములు రు. 2—70

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 8:

వెండి కిలోగ్రాం	రు. 272.00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు. 2.75
స్థానిక (దాదాపు) వెండి (12 కి.గ్రా.)	రు. 262.00
చిల్లరధర	రు. 2-65

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములకు రెడి రు. 232—00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాం

బోల్డు నుకీరియర్ కోడెపూటకి	రు. 98.00
ఆముదం 100 కిలో గ్రాం	
తిరువత్తూరు	రు. 215.00
కొబ్బరినూనె	
క్విలన్ యం. యస్.	రు. 58.00
ఆలోప్	రు. 57.00
రాజా	రు. 57.00
వేరుశెనగ పిండి	
(—)72కిలోగ్రాముల బస్తా	రు. 35.50

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, జనవరి 7: భారత యూనిట్ ట్రస్ట్ యూనిట్‌ల అమ్మకపు కొనుగోలు ధరలు యూనిట్ ఒకటికి వరుసగా రు. 10-50, రు. 10-00 ఉ. రేపుకూడా యివే ధరలు ఉంటాయి.

బందరులో పడవల నిర్మాణకేంద్రం

స్థాపనకు పారిశ్రామిక వేత్తల సుముఖత

బందరు, డిశంబరు 26: ఇక్కడ పడవల నిర్మాణకేంద్రమును నెలకొల్పే విషయమై ఒక సహకార సంఘమును ఏర్పాటు చేసుకునేందుకు పారిశ్రామిక వేత్తలు ప్రయత్నిస్తున్నారు.

ఏర్పాటు చేసుకోగలిగిన సహకారసంఘం ప్రధాన 'ప్రమోటర్'గా శ్రీ ఎం. జగన్నాథంను పారిశ్రామికవేత్తలు ఎన్నుకున్నారు.

ఇక్కడ రేవులగ్గర పడవల నిర్మాణ పరిశ్రమకువాడను నెలకొల్పే విషయంపై ఆసక్తిగల పారిశ్రామిక వేత్తలను—కృష్ణాజిల్లా వాణిజ్య మండలి కార్యదర్శి గత మంగళవారం మండలి కార్యాలయంలో సమావేశపరచారు. వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ ఎం. జగన్నాథరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. 11 మంది సభ్యులు హాజరయ్యారు.

ఈ సమావేశానికి పారిశ్రామికవాడల తాలూకు జాయింట్ డైరెక్టరు శ్రీ సర్దార్ ఆలిఖాన్, వాణిజ్య పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు (విజయవాడ) శ్రీ వి. వి. కృష్ణారావు, కేంద్రప్రభుత్వ రవాణా శాఖ తాలూకు రీజనల్ సేల్స్ ఆఫీసరు శ్రీ సుబ్రహ్మణ్యంగార్లుకూడ హాజరయ్యారు.

150-300 టన్నుల ఓడలను, ప్రయాణానికి ఉపయోగపడే చిన్నపడవలను, చేపల పట్టేందు కుపయోగపడే పడవలను పబ్లిక్ వర్క్సుశాఖకు అవసరమయ్యే పడవలను నిర్మించే పడవల నిర్మాణ కేంద్రమును నెలకొల్పవలసిన అవసరాన్ని శ్రీ సర్దార్ ఆలీఖాన్ పారిశ్రామిక వేత్తలకు చక్కగా వివరించారు. పడవల నిర్మాణకేంద్ర స్థాపనకు ఎంతడబ్బు కావలసివచ్చేది, రాష్ట్ర ప్రభుత్వమునుండి లభ్యమయ్యే ఆర్థిక సహాయము, తదితర వివరాలనుకూడా ఆయన వివరించారు. ఈ పడవల నిర్మాణకేంద్రము స్థాపన పథకమును చేబట్టి అమలు జరుపవలసిందిగా ఆయన పారిశ్రామిక వేత్తలను కోరారు.

ఈ విషయంలో భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకునే నిమిత్తము జనవరి 17 వ తేదీన, పడవల నిర్మాణ కేంద్ర స్థాపన విషయంలో ఆసక్తి గలవారిని సమావేశ పరచవలసిందిగా శ్రీ జగన్నాథరావును పారిశ్రామిక వేత్తలు కోరారు. గిలకలదిండి గ్రామంలో ఈ పడవల నిర్మాణ కేంద్రమును నెలకొల్పే విషయంలో సలహాపొందే నిమిత్తము కాకినాడలోని స్టేట్ పోర్టు ఆఫీసరును కూడా జనవరి 17 వ జరుగనున్న సమావేశానికి ఆహ్వానించుటకు నిర్ణయించారు.

రాష్ట్రవార్తలు

రాజమండ్రి సహకార కేంద్ర స్టోర్సు

పాలకమండలి ఎన్నిక

రాజమండ్రి, డిశంబరు 24: రాజమండ్రి కో—ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ పాలకమండలి సభ్యులకు శ్రీయుతులు వాడ్రేవు బాపిరాజు, తంగిరాల జగన్నాథం, జత్తన సుబ్బారావు (ఎం. ఎల్. ఏ.) గార్లు విరగ్రీవంగా ఎన్నికయినారు. మిగిలిన 9 స్థానాలకు జరిగిన ఎన్నికలలో శ్రీయుతులు పాన్నాడ వేంకటాద్రి, మంబరాజు చంద్రశేఖరం, పత్తి గంగిరెడ్డి, ఇంగువ రామకృష్ణయ్య, మేడూరి సత్యనారాయణ, జాస్తి శ్రీకృష్ణమూర్తి, గాదిరెడ్డి లక్ష్మణరావు, కోయారి వేంకటసుబ్బారావు, పి. అప్పారావుగార్లు ఎన్నికయినారు.

ఓటిరాలో యీ ఎన్నికలను నిర్వహించిన శ్రీ తన్నీరు బుల్లయ్యకు వందనములర్పిస్తూ, గత ఆదివారం జరిగిన రాజమండ్రి కో—ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ సర్వసభ్య సమావేశం తిర్మానించింది. ఈ సమావేశానికి శ్రీ వాడ్రేవు బాపిరాజు అధ్యక్షత వహించారు.

1962-63 ఆడిటు రిపోర్టు—లాభముల పంపకమూ, 63-64 సం.రం జమా ఖర్చులూ—ఆస్తి అప్పుల వివరాలూ, తరుగులూ వగైరా పాలకమండలివారి సూచన ప్రకారం ఏకగ్రీవంగా ఆమోదింపబడినది.

పాలసా సేవికిలో 16 బ్రాంచీలూ—10 బియ్యం డిపోలూ నిర్వహించబడుతూ వున్నట్లు తెలుపబడింది. ప్రభుత్వం సరఫరాచేసే బియ్యంవారి అనుమతిప్రకారం అమ్ముతూవున్న డిపోలవల్ల లాభంలేదుసరిగదా నష్టం సమ్భవిస్తున్నట్లు తెల్పబడింది. అయినా ప్రజాసేవకుము తీర్చే నిమిత్తము యీ బాధ్యతనైన వేసుకోవలసివచ్చిందని తెల్పారు.

ప్రభుత్వంవద్దనుంచి సబ్సిడీ కోరవలసి నదిగా సభ్యులు సలహా యిచ్చారు.

ప్రస్తుత భవనానికి మొదటి అంతస్తు నిర్మాణమునకూ, గిడ్డంగి నిర్మాణమునకూ లారీ కొనుటకు అధ్యక్షుడు చేసిన ప్రతిపాదనలు ఆమోదింపబడినవి. (స్వ. వి.)

సమితి అధ్యక్షులకు సన్మానం

తెనాలి, జనవరి 2: తెనాలితాలూకా అనంతవరం గ్రామంలో ప్రాథమిక ఉపాధ్యాయసంఘం వారు ఇటీవల తెనాలి, అమృతలూరు, ఈమని సమితుల అధ్యక్షులు శ్రీయుతులు ఘంటా రామకృష్ణయ్య, జొన్నకూటి ఆదినారాయణ, అంగలెడ్డి చినసాంబిరెడ్డిగార్లకు సన్మానము జరిపారు. సన్మాన సభకు శ్రీ కప్పగంటి రెడ్డెమ్మ అధ్యక్షత వహించారు. ప్రథమంలో అనంతవరం పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ భూపిళ్ళ శేషయ్య జాతీయపతాకాన్ని ఎగుర వేశారు. సమితుల అధ్యక్షులు ముగ్గురికీ శ్రీ సి. హెచ్. లక్ష్మీనారాయణ సన్మాన పత్రములు చదివి సమర్పించారు. ప్రాథమిక విద్యావిధానంలోని లోపాలు, ఆనవరమైన పనులనుగురించి శ్రీయుతులు సీతారామయ్య, గాదిరాజు రాధాకృష్ణమూర్తి, యాబలూరి కల్యాణశంకర శర్మ, కుప్పా జైరాగిశాస్త్రి, యాబలూరి ఆదినారాయణశర్మ, కొత్త వల్లి రాజగోపాలరావు ప్రభృతులు ఉపన్యసించారు.

సమితుల అధ్యక్షులు ముగ్గురు తమకు జరిపిన సన్మానానికి తమ కృతజ్ఞతలను వెల్లడించారు. శ్రీ యాబలూరి ఆదినారాయణ శర్మ సమితుల అధ్యక్షులకు ఇదివరకు తేటిపిందు నిచ్చారు. (స్వ. వి.)

35 వేల బేళ్ల పాత పొగాకు

క్రయానికి విదేశాలనుండి ఆర్డరు

గుంటూరు, జనవరి 7: తాము సర్వటిలిన ఆఫ్రికన్ దేశాలవారు మనదేశం పొగాకును ఎక్కువగా కొనడానికి సంకల్పించుకున్నారని, 35 వేల బేళ్ల పాత పొగాకును కొనడానికి ఆర్డరు అందిందని గుంటూరు పుకాకు పొలక సంఘాధ్యక్షుడు శ్రీ వేబోలు పానుమయ్య చెప్పారు.

విదేశ పర్యటనమండి తిరిగివచ్చిన సందర్భంగా, పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో గతంసోమవారం జరిగిన అభినందన సభలో మాట్లాడుతూ శ్రీ పానుమయ్య పై విషయాన్ని వెల్లడించారు. తాము పర్యటించిన దేశాలలో భారత్‌కు ఏంతో ఆప్యాయత కలపించిందన్నారు.

శ్రీ సుబ్బారావ్‌బాబు కట్టారి నరసింహారావు, శ్రీ కె. వి. రెడ్డిగార్లు శ్రీ పానుమయ్యను అభినందిస్తూ ప్రసంగించారు.

వృద్ధకాంగ్రెసు వాయకులు శ్రీ గుళ్ళపల్లి పున్నయ్యశాస్త్రిని వారి షష్టిపూర్తి సందర్భంలో సన్మానించుటకు పట్టణ కాంగ్రెసు కార్యవర్గం వారు నిర్ణయించారు. శ్రీ సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

శ్రీ రామకోటి మహోత్సవములు

గుంటూరు, జనవరి 1: శ్రీ సీతారామ నామ సంకీర్తన పద్మ అధ్యర్యమున 32 వ వార్షిక శ్రీ రామకోటి మహోత్సవములు యిక్కడ శ్రీ రామనామక్షేత్ర ఆవరణలో ప్రభుత్వ ఆస్థాన కవివిద్వాంసులు శ్రీ కాశీ కృష్ణాచార్యులవారి సర్వోపద్రష్ట్రత్వమున అత్యంత జయప్రదంగా నిర్వహింపబడినవి.

స్వామి చిన్నయానందంగారు యీ పుణ్యకార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీయుతులు ఎం. ఆర్. అప్పారావు, వి. శ్రీనివాసాచారి కె. వెంకటరంగయ్య, పి.వి.నరసింహారావు, మేడూరి నాగేశ్వరరావు, కల్లూరి చంద్రమౌళి, మాధవపెద్ది నాగేశ్వరరావుగారలు వివిధదినాల కార్యక్రమాలకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జటావల్లభుల పురుషోత్తం, అగ్రజా సత్యనారాయణశాస్త్రి, ప్రభాకర ఉమామహేశ్వరపండిట్, బొడ్డుపల్లి పురుషోత్తం, పి. హెచ్. జమదగ్నిశర్మ, శ్రీ రామశరణ్, మతుకుమల్లి నరసింహారావు, టి. సుబ్రహ్మణ్యశాస్త్రి, రావకొండ వెంకటేశ్వర్లుగార్లు ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ అంబవేయులు వందనసమర్పణ చేశారు. [స్వ. వి.]

బి. ఎస్‌సి. (అగ్రి) ఫలితాలు

తిరుపతి, జనవరి 4: 1964 అక్టోబర్‌లో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం వారు నిర్వహించిన బి. ఎస్‌సి. (అగ్రి) పరీక్షలో క్రిందినంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

సెకండ్ బి. ఎస్‌సి. (అగ్రి)

మొత్తం పరీక్ష: లేదు.

అగ్రానమిలో ఉత్తీర్ణులు: 144 61 63 67 మరియు 73.

అగ్రికల్చరల్ బాటనీ: 144 49 50 53 58 64 మరియు 67 టు 170.

అగ్రికల్చరల్ కెమిస్ట్రీ: 147 53 54 57 58 61 62 70 మరియు 175.

అగ్రికల్చరల్ జువాలజీ, ఎంటమాలజీ: 144 46 48 51 టు 53 58 60 61 63 టు 68 71 టు 75.

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (సివిల్): 144 45 50 55 58 59 61 71.

అనిమల్ హస్బెండ్రీ, హైజీన్: 144 50 53 58 61 64 69 73.

III బి. ఎస్‌సి. (అగ్రి)

అగ్రానమి: 186 మాత్రం.

అగ్రికల్చరల్ బాటనీ: 178 86 91 మరియు 92

అగ్రికల్చరల్ కెమిస్ట్రీ 178 టు 83 85 టు 92.

అగ్రికల్చరల్ ఎంటమాలజీ: 176 85 86.

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (మెకానికల్): 177 82 84.

ఫోర్డిక్చరల్: 181 86 90.

కోయంబత్తూరు, జనవరి 5: మొండి రోగాలకు చికిత్స చేసేందుకుగాను ఇన్సులిను విషయంలో "ఇన్సైర్‌హోల్"ను వెలికితీసినట్లు డా. న్నీ స్వామీనాథన్ తెలిపారు. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త శ్రీ జి. ఆర్. వెంకటేశులు పేటేటు సమీపంలో 2 ఎకరాల స్థలాన్ని ఇచ్చారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8; మ: 1-30; సా: 6; రా: 9.]

ఆదివారం, జనవరి 10

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 సంకీర్తనం 7-30 అమరవాణి 7-45 జి. వి. శ్రీరాములుసితార్ 8-15 లలితసంగీతం 8-30 మరాటీ శ్రోతలకు 9 వాతావరణ సూచన 9-30 కన్నడశ్రోతలకు 10-00 హిందీలో కదంబ కార్యక్రమము 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 విద్యార్థులకు 1-00 రంగస్థల్లి 1-40 హిందీవార్తలు 2-00 వాతావరణ సూచన 2-10 ఉ. వా. 2-20 బాలవినోదం 3-00 వాటిక (విజయవాడమండిరిలే) 4-00 ప్రసారసమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వస్తుతాంశం 6-20 లలిత 7-15 లలిత 7-30 నగరవాణి 8 ఆంగ్లప్రసంగం 8-10 విరామ సంగీతం 8-15 చిత్రసీమ 8-45 ఆటల సమీక్ష 9-15 ఉర్దూలో వార్తలు 9-30 జి. వి. శ్రీరాములు: సితార్ 9-45 ఉర్దూ కార్యక్రమము 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వరె 8-30 మంచాల జగన్నాథరావు: వీణ 9-30 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 12-30 ఎ వరె 2-10 ఎస్. రాజగోపాలక్ష్మి 2-20 ఎ వరె 4-00 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 నాట్యగోష్ఠి 8-00 ఎ వరె 8-45 కమలా కైలాసనాథన్ 8-55 ఎ వరె 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 సంగీతామృతం 10-30 ఎ వరె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 7-45 ముద్దు నంగీత్ 8-15 (సాంబశివ 8-30 పాలవెల్లి 9-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 ఎస్. ప్రభావతి 1-00 రంగనాథ్ 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 3-00 ప్రౌఢి నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (హిం. వా. 6-15 (హైదరాబాద్‌నుండి రిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 పుష్పల పిరిపోను యాంజలు: సయిలిన్ 8-55 ప్రస్తుతాంశం 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-25 నిరామ సంగీతం 9-30 రాగరసం 9-45 లలిత సంగీతం: 10-00 ఎస్. ప్రభావతి 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళవాద్యం 6-50 వేద కార్యక్రమ వివరణ 6-55 అరుల్‌వాక్కు 7-00 తిరుప్పావై, తిరువెంబావై 7-15 త. వా. 7-30 చిత్రగానం 8-00 మధుర గీతం 8-15 పి. ఎస్. వాసుదేవస్వామి 9-15 ప్రసార సమాప్తి.

మ. 12-30 కీర్తనమాల 1-00 ఎస్. బి. మూర్తి:

అణ్వాస్త్ర నిర్మాణం సమస్య:

విషయనిర్ణయసంఘంలో తీవ్రమైన చర్చ

పాకిస్తాన్ తయారుచేస్తే ఏమవుతుందని ప్రశ్న: పాటుపరీక్షకు చోటులేదని మొరార్జీ

దుర్గాపూర్, జనవరి 8:

నీతినియమాలు పాటించని చైనాను బలంతో ఎదుర్కొనడానికి భారత్ అణ్వాస్త్రం తయారుచేసితీరాలని గత రాత్రి యిచ్చట జరిగిన భారతి జాతీయ కాంగ్రెస 69 వ సమావేశపు విషయ నిర్ణయసంఘ సమావేశంలో పెక్కుమంది సభ్యులు గట్టిగా వాదించారు.

మూడు గంటలసేపు — అర్ధరాత్రివరకు—సమావేశం జరిగినా చర్చలు అసంపూర్ణంగానే వున్నవి.

బహుశా వేటిపర్యంతో ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి చొరవతీసుకొని మాట్లాడవచ్చు.

ముమ్మందు ఏమైన విషమపరిస్థితులు ఏర్పడితే ఎదుర్కొనడానికి అణ్వాయుధం తయారుచేసేశక్తిని భారత్ సమీకరించుకొని వుండడం అవసరమని శ్రీ భారత్ ఝా ఆజాద్ (బీహార్) సూచించగా సభ్యుల హర్షధ్వనులతో వివాదాలు చేశారు.

అంతర్జాతీయ వ్యవహారాలపై అధికార తీర్మానానికి శ్రీ ఆజాద్ ఒక సవరణకూడా ప్రతిపాదించారు. అందులో పైసూచన ఏమీ లేదు.

అధికార తీర్మానాన్ని మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రతిపాదిస్తూ, అణ్వస్త్రనిర్మాణ అలోచనాధ్యాయం ఎప్పటికీ మూసివేయవలసిందన్నారు. అణ్వాయుధ నిర్మాణపు పోటీలో భారత్ చేరి దీంచేత ఆత్మవిధ్వంసానికి వేగిరపడుతున్నదన్నకూట అని విమర్శించారు.

మిశ్రా ఘాటైనమాట

గాంధీజీ, జవహర్‌జీలు జన్మించిన పుణ్యశాంతిసీమలో సర్వవిధ్వంసక అస్త్రాల నిర్మాణానికి అవకాశంలేదని శ్రీ దేశాయ్ వాదించగా శ్రీ బిభూతిమిశ్రా (బీహార్) అందుకొని, కొందరునాయకులు గాంధీజీ బోధనలు పెక్కింటిని కాలదన్ని కొన్నింటిలోమాత్రం నీడకోరడం ఆశ్చర్యకరమన్నారు.

చైనా అణుబాంబు తయారుచేసినందువల్ల భారత్ రక్షణపై పడగల ప్రభావాన్ని పరిశోధించేందుకు ఒకసంఘాన్ని నియమించగునని శ్రీ కె. సి. పంత్ కోరారు. అణుశక్తి శాస్త్రంలో చైనా, భారత్‌ల విజ్ఞానంలో వ్యత్యాసం లేకుండా తెల్యవచ్చిందని భారత అణుశక్తి పరిశోధనసంస్థను కోరదగునని మాచిందారు.

అణ్వస్త్రగాజ్యాల రక్షణను భారత్‌కోరడం అవసరమని శ్రీ శ్రీరామరెడ్డి అన్నారు.

పరీక్షకు చోటేదని మొరార్జీ ప్రశ్న

అణ్వస్త్ర నిర్మాణం భారత్ ఉన్నతఆశయాల నిర్వహణమే కాగలదని శ్రీ మొరార్జీ దేశాయ్ పేర్కొనారు. ఆహారము, వస్త్రము, గృహవసతి కలుగజేయడమే బృహత్ సమస్యగా పరిణమిల్లినప్పుడు ఉన్న స్వల్ప ధనం అణ్వస్త్రాలను తయారించడం వివేకం కాబోదన్నారు. అధికజనాభాకల దేశంలో ఎప్పట అణ్వస్త్రాన్ని పాటువరీక్షార్థం ప్రేల్చనా మనజీవనానికే తేరిపోని ముప్పుకాగలదన్నారు. ప్రపంచశాంతి, వివిధ విధానాలకు భారత్ దూరం కాదని వక్కాణించారు.

ఛాలిహా వాదన

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. డి. ఛాలిహా అధికార తీర్మానాన్ని బలపరుస్తూ ఇతర వివిధ రాజ్యాలు భారత్ లక్ష్యాలను బలపరుస్తున్నవని, ప్రపంచశాంతి శత్రులను భారత్ సంఘటితపరచవలసి వున్నదని చెప్పారు.

చైనా ఉద్దేశం

శ్రీ భగవత్ ఝా ఆజాద్ (బీహార్) మాట్లాడుతూ భారత్ భూభాగాలను చైనా పాకిస్తాన్‌లు ఆక్రమించుకొని వున్నదని భారత్ అణ్వస్త్ర నిర్మాణ పాక్కులను వదులుకోరాదని అన్నారు. చైనా అణ్వస్త్రం తయారు చేసింది అమెరికాకైనా, ఏ రష్యాకైనా వేయడానికి కాదని సిద్ధాంతీకరించి భారత్‌పైనే వేయడానికి నిర్మించిందని వాక్రుచ్చారు. ఆఫ్రో ఆసియా రాజ్యకూటమిని చైనా ఈ పరదే పీల్చిందన్నారు.

ఈ రోజులో ఏ దేశమూ స్వేచ్ఛగా జలంలేక శాంతిమంత్రాలు చదువరాదన్నారు. అణుపేళుళ్లతో సాధారణ అణ్వస్త్రాలనుకూడా చైనా ప్రయోగించగలదన్న విషయం మరువరాదన్నారు.

భారత్ ఎప్పుడూ అణ్వస్త్రాలు తయారు చెయ్యదని చెప్పడంకంటె స్వాతంత్ర్యానికి భంగం కలిగినప్పుడు ఆత్మరక్షణార్థం అణుశక్తిని వినియోగించక మానదని వక్కాణించడం మంచిదన్నారు. ఇందుకు తీలుగా ఒక సవరణను ప్రతిపాదించారుకూడా.

చైనా కలిగించిన భారతభూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకొన్నప్పుడే నెహ్రూ ఆత్మకు శాంతి వుంటుందని శ్రీ బిభూతి మిశ్రా (పార్లమెంటు సభ్యుడు) తన ప్రసంగంలో పేర్కొన్నారు.

అణ్వస్త్ర నిర్మాణం ఏమంత వ్యయమైనదికాదని "తలకెసినే" శాస్త్రజ్ఞులు చెప్పినట్లు శ్రీ మిశ్రా అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం భారత్ అణ్వస్త్ర నిర్మాణశక్తిని నృత్తపరచుపక్షే ప్రజలు కాంగ్రెస్‌ను గద్దెదించి దింప గలరని హెచ్చరించారు.

శ్రీ సి. కె. రెడ్డి (ఆంధ్ర) మాట్లాడుతూ భారత్ క్షమించకూడా శాంతియుత, వివిధవిధానాలను కృతనిర్ణయంతో కొనసాగించాలన్నారు.

చైనా ఒకవేళ భారత్‌తో మైత్రితోవున్నా అది అణ్వస్త్రం పొందివుండడం భారత్‌కు మళ్లీ ఒత్తిడికాగలదని శ్రీ కె. సి. పంత్ (ఉత్తరప్రదేశ్) హెచ్చరించారు. రేపు పాకిస్తాన్‌కూడా అణ్వస్త్రం తయారుచేస్తే ఏమవుతుందన్నారు. అంచేత ఈ పరిస్థితులు, పరిణామాలు అన్నింటిగురించి సమగ్రపరిశీలన జరిపేందుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించాలన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు (ఆంధ్ర) మాట్లాడుతూ చైనా అణ్వస్త్రపాటువరీక్ష జరిపినందువల్ల ప్రపంచశాంతికి మరోప్రమాదం ఏర్పడిందని చెప్పే సాహసం భారత్‌కు లేనట్లు కన్పిస్తున్నదన్నారు.

ఐక్యరాజ్యసమితినుంచి ఇండోనేసియా తప్పుకుంటూవున్నదీ అంటే ఏదో ఒక ప్రబలరాజ్యం మద్దతు దానికి వుండి వుంటుందని అన్నారు. ఇట్టి పరిస్థితిలో ఐక్యరాజ్యసమితిని బలపరచడం, వ్యతిరేకశక్తులను బలహీనపరచడం, ప్రపంచశాంతికి మరింతగా పాటుపడడం అవసరమన్నారు.

శ్రీ నయుడు లాహ్మద్ అన్సారీ (ఉత్తరప్రదేశ్) మాట్లాడుతూ దేశరక్షణకు ఉపయోగించిన అస్త్రాలకు రక్షణ బడ్జెట్‌లో అంతంత మొత్తాలు ప్రత్యేకించడమెందుకని ప్రశ్నించారు.

అణ్వస్త్రాన్ని తయారుచేసినంత మాత్రాన శాంతికి శత్రువులం కాజాలమని గమనించదగునని శ్రీ ఎస్. ఎన్. మిశ్రా (బీహార్) అన్నారు.

శ్రీ టి. చంగల్వరాయన్ (మద్రాసు) అధికార తీర్మానాన్ని బలపరుస్తూ అంతర్జాతీయంగా భారత్ యిచ్చిన అభయమును పాటించవలసి వుంటుందన్నారు: భారత్ అణ్వాయుధ నిర్మాణానికి దిగితే విబంధరాజ్యాల బంధాలే తెగిపోగలవేమోనని సూచించారు.

దేశంలో బలంగా వున్నంతకాలం విదేశాలనుంచి భయపడవలసిన అవసరంలేదని శ్రీఆర్. రమణ్ (ఢిల్లీ) వక్కాణించారు.

ఏదేశమూ అణ్వస్త్రాలు తయారు చెయ్యకుండా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుకోవాలని శ్రీమతి శాంత కొచేకర్ (మహారాష్ట్ర) సూచించారు.

అణ్వస్త్రం కేవలం విధ్వంసక ఆయుధమే కాదని శాంతిరక్షణ కటిమగూడా దానికి వున్నదని సర్దార్ ఉదమ్ సింగ్ (పంజాబ్) వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామిక రాజ్యమైన భారత్‌కు అత్యవసరంగా కావలసింది సాంఘిక సంక్షేమం కాని ప్రళయం బాంబుకాదని శ్రీనుబేరావ్ కాందన్ (ఉత్తరప్రదేశ్) అన్నారు.

శుక్రవారంనాడు చర్చ కొనసాగుతుంది.

పాకిస్తాన్ అధ్యక్ష ఎన్నికలలో విజయాన్ని సాధించిన అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ ఖాన్ (కుడి)ను ఒక ప్రత్యేకవిలాసి మెడలో మాలవేసి అభినందిస్తున్న దృశ్యం.

దేశ పునర్నిర్మాణానికి ప్రజాసహకార సాధన

కాంగ్రెస్‌వారి కర్తవ్యంపై కార్యవర్గం తీర్మానానికి విషయనిర్ణయ సంఘ ఆమోదం

దుర్గాపూర్, జనవరి 7:

భారత జాతీయ కాంగ్రెస్ 69 వ మహాసభ విషయ నిర్ణయ సంఘం నేడిక్కడి సమావేశమై కాంగ్రెస్‌వాదులకు కర్తవ్యం నిర్దేశించింది.

దేశ పునర్నిర్మాణ కార్యకలాపాలను పటిష్టంగా కొనసాగించే నిమిత్తం కాంగ్రెస్‌వారు ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకొనివారిలో ఒకరై, కృషిచేయాలనిఉద్బోధించింది.

ఈ సమావేశానికి అధ్యక్షుడు కామరాజ్ అగ్రాసనాధిపత్యం వహించారు. కాంగ్రెస్‌వాదులు కలలు, కలలోలు విడనాడి. సంస్థకు ప్రతిష్ఠతెస్తూ, సంస్థ ఆశయాలను ప్రచారంలోకి తేవాలని, వ్యవసాయోత్పత్తిని అధికం చేయటం వగైరా కార్యక్రమాలలో పాల్గొనాలని, అయన ఉద్బోధించారు.

కాంగ్రెస్‌వాదుల కర్తవ్యం గురించి కార్యవర్గం చేసిన తీర్మానాన్ని శ్రీ లతుల్యఘోష్ ప్రతిపాదించగా, మూడుగంటలసేపు చర్చ అనంతరం అది ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

చర్చలో పాల్గొన్నవారిలో కొందరు కాంగ్రెస్‌లో శాసనవ్యవహారాల నిర్వహణ విభాగానికీ, వ్యవస్థా నిర్వహణ విభాగానికీ మధ్య సయోధ్య సభ్యత వుండటంలేదని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వాధికారంచేపట్టినవారుఆపదవులను వదలటానికి ముందుకు రాకపోవటంవలన వ్యవస్థా నిర్వహణలోనివారు నిస్పృహతో ఎక్కడివారు అక్కడే వుండిపోవలసి వస్తోందని కొందరు ఆక్షేపించారు.

దున్నేవాడికి భూమి అందేటట్లుచేయటం మొదలైన సంస్కరణలను పూర్తిగా అమలు జరపకపోవటంవల్ల కాంగ్రెస్ సందేశాన్ని మరింతవటిష్టంగా వ్యాప్తించేయటం సాధ్యం కావటంలేదని కొందరు అన్నారు.

కాంగ్రెస్ కార్యక్రమాలలో సౌష్ఠవమైన ధోరణి ఎక్కువగా కనిపించాలనీ, పరిపాలనా యంత్రాంగాన్ని చక్కదిద్దాలనీ, నిజాయితీలేనివారినీ, కులమతతత్వంతో వ్యవహరించేవారినీ కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎన్నికలకు నిలబెట్టరాదనీ కొందరు కోరారు.

సభావేదికపై శ్రీ కామరాజుతో పాటు ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, గుల్జారీలాల్ నందా, మొరార్జీదేశాయ్, ఇందిరాగాంధి, ఎస్. కె. పాటిల్, జగ్జీవన్‌రాం, విజయలక్ష్మి పండిట్, ముఖ్యమంత్రులు, తదితరపెద్దలు ఆసీనులైనారు. అప్పోనసంఘాధ్యక్షుడు అజయకుమార్ ముఖర్జీ అధ్యక్షుడనీ, ప్రధానికి పూలమాలలు వేశారు.

ఈ సంఘం మొదట అఖిలభారత కాంగ్రెస్ సంఘంగా సమావేశమై కార్యదర్శి వివేదికనూ, కోశాధికారి జమాఖర్చులనూ—ఆమోదించటంవలన లాంఛనాలను పూర్తిచేసింది. తర్వాత విషయనిర్ణయ సంఘం హాలో చర్చలు ప్రారంభించింది.

అధ్యక్షుడు కామరాజ్ తమిళంలో ఉపన్యసిస్తూ ప్రజలలో అధిక సంఖ్యాకులైన పేదల పరిస్థితులను బాగుపరిచేనిమిత్తం మూడు సణాళికలకు వేరు అనులు పరిచామనీ, ఆ అనుభవంతో నాల్గవదానిని తయారు చేసుకొంటున్నామనీ, పూర్వపు లోటుపాట్లను పరిదిద్దుకొని ఇందులో వ్యవసాయోత్పత్తిని పెంపొందించుకోవలసి వున్నదనీ అన్నారు. గత సంవత్సరం ఆహారం విషయమై కలిగిన అవస్థలను పేర్కొని, బాధ్యత ఒక్క ప్రభుత్వానిదేనని ఎంచరాదనీ, ఉత్పత్తిని అధికం చేయటానికి కాంగ్రెస్ వారంతా సకలకృషీ చేయాలనీ అన్నారు.

పిమ్మట కాంగ్రెస్ కార్యదర్శిగావుండి, గుంటూరు ఎం. బి. సి. సి. సమావేశానంతరం మృతిచెందిన బి. రాజగోపాలన్, రాజకుమారి అమృత్‌కౌర్, జగన్‌మోహన్‌దాస్, సి. కె. గోవిందన్‌నాయర్, పి. టి. చాకో, ఖగేంద్ర వాఘ్‌వస్కర్, హెచ్. సి. దాసప్ప, వి. టి. కృష్ణమాచారిగార్ల మృతికి సంతాపం వెల్లడించే తీర్మానం చేయబడింది.

తర్వాత నెహ్రూ స్మారకనిధి, లాలా లజపతిరాయ్ శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన తీర్మానము, రామేశ్వరం తుపాను బాధితులకు సానుభూతి తెలిపే తీర్మానమూ చేయబడినాయి.

అనంతరం శ్రీ లతుల్యఘోష్ కాంగ్రెస్‌వారి కర్తవ్యాలకు సంబంధించి కార్యవర్గం అంతకుముందు చేసిన తీర్మానాన్ని ప్రతిపాదించారు. స్వాతంత్ర్యం సంపాదించటంతో కాంగ్రెస్‌వారిపని తీరిపోలేదు. రాజకీయ స్వాతంత్ర్యం అనే ఒక లక్ష్యాన్ని మాత్రమే సాధించాము. దారిద్ర్యం, నిరక్షరాస్యతలకు దేశంలో తావులేకుండాచేసి 44 కోట్ల ప్రజ సౌఖ్య సౌభాగ్యాలతో నివసించగల రీతిగా సమాజాన్ని పునర్నిర్మించుకోవలసినవని ఇంకా అట్లాగేవుంది. అన్నివర్గాల ప్రజలకూ కాంగ్రెస్ ఆశయాలను వివరించి వారందరి సహకారం సంపాదించి ఈ బాధ్యతను కూడా నిర్వర్తించుకోవటం కాంగ్రెస్‌వారి కర్తవ్యం.

ఈ రోజులో కాంగ్రెస్‌వారే సంస్థను విమర్శించటం పరిపాటి అయింది. ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచటానికి కాంగ్రెస్ పరిపాలనను నిర్వహిస్తున్నది. కొన్ని పొరపాట్లు జరిగితే జరగవచ్చు. వాటిని దిద్దుకోవచ్చు. కాని కాంగ్రెస్‌వారు తలవంచుకొనవలిన పనులేమీ కాంగ్రెస్ చేయలేదు. కనుక కాంగ్రెస్‌వారు తమధోరణి మార్చుకొని, అందరూ ఐకమత్యంగా, హృదయపూర్వకంగా ఈ దేశంలో మనిషికీమనిషికీ మధ్యగల వ్యత్యాసాలు వన్నిటినీ తొలగించటానికి పూనుకోవలసిన తరుణం వచ్చిందని మనవి చేస్తున్నాను. ఇందుకు ప్రణాళికలు సిద్ధపడితే సహనంతో వాటిని తోసివేయారి. అందుకు అవసరమైతే పూర్వ సహచరులలో కొందరిని కోల్పోవటానికైనా వెనుదీయ వక్కర్లేదు. అని శ్రీ ఘోష్ అన్నారు.

శ్రీ సాదిక్‌అలీ తీర్మానాన్ని బలపరుస్తూ సంస్థ రెండువిభాగాలుగా వ్యవహరించటం వచ్చినతర్వాత వ్యవస్థా విభాగంముందు స్పష్టమైన కార్యక్రమం ఏమీలేకుండా పోయిందన్నారు. దేశం విషమపరిస్థితిలోవున్న ఈ సమయంలో కాంగ్రెస్ ఒక పెద్దసవాల్‌ను ఎదుర్కొంటున్నది. కాంగ్రెసువాదులు పెద్ద, చిన్న అంతా దేశాభివృద్ధికృషిలో ఎవరి పాత్రను వారు నిర్వర్తించాలి. సంస్థను తమే పునరుజ్జీవింప చేయాలి. ముఖ్యంగా యువజనులపై విశేష భారం వుంది. వారు కాంగ్రెస్ సందేశాన్ని దేశం మూలమూలకూ వ్యాపింపచేయాలి, కార్మిక, కర్షక రంగాలపట్ల కాంగ్రెస్ కార్మిక విభాగం మరింత శ్రద్ధ చూపాలి. అని ఆయన అన్నారు,

చర్చలో శ్రీయుతులు కె. కె. ఛటర్జీ, ఎం. బి. నారాయణచౌదరీ, కాశీనాథపాండే, ఎస్. ఎన్. మిశ్రా, జగదీశ్ కుడిసియా, అబీద్ అల్లీ, అల్లురాయ్‌శాస్త్రి, కె. ఎస్. రట్టు, నగేనారాయ్, హెచ్. ఎన్. బహుగుణ, జగన్నాథరావు చంద్రికే, పి. జి. కరుతిరుమన్, కృష్ణదేవ్ లిపాకి, గజాధరదాత్త, కమలదేవి నారాయణస్వామి, శ్రీమతి ఇందేంద్ర కుమారి బాజ్పాయ్ పాల్గొన్నారు.

పిమ్మట చర్చ ముగించవలసిన ప్రతిపాదనరాగా సభవారు దానిని ఆమోదించారు. అటుపైన శ్రీ అతుల్యఘోష్ చర్చకు జవాబిస్తూ ప్రతికాంగ్రెసువాదీ గత 17 ఏండ్లలో సంస్థపట్ల తనకుగల కర్తవ్యాన్ని నిర్వర్తించిందీ లేదీ గుండెమీద చెయ్యివేసుకొని పరిశీలించుకోవలసిన సమయం వచ్చిందన్నారు కార్యవర్గం ఇప్పుడు పిలుపునిచ్చింది. మనం అందరం విమర్శలు విసర్జించి, మన కర్తవ్యాలను నిర్వర్తించాలి. దేశదారిద్ర్యాన్ని నిర్మూలించటం, సంస్థను శక్తివంతం చేయటం ఒక పవిత్ర కర్తవ్యంగా భావించాలి. మంత్రులుమా మరికొందరినీ మనం ఎప్పుడూ విమర్శిస్తూ వుంటాము. మనమేదో ప్రేక్షకులమైనట్లూ, కాంగ్రెస్ కార్యక్రమం విషయంలో మనకేమీ బాధ్యతా, సంబంధం లేనట్లూ వ్యవహరిస్తూంటాము. అదికాదు. కాంగ్రెస్ విస్తృతాత్మకమైన సంస్థ అని మా నమ్మకం. కార్యకర్తలు చురుకుగా వుండకపోతే సంస్థకు ఎంతో అవకాశం చేసినవారవుతారు. అని ఆయన అన్నారు,

అనంతరం సవరణలన్నీ ఉపసంహృతులై తీర్మానం ఏకగ్రీవంగా అంగీకరించబడింది.

నెహ్రూ ఆదర్శాల సాధనకు కాంగ్రెస్ దీక్షాస్వీకారం

మహానాయకునికి జోహార్లు అర్పిస్తూ పునరుద్ఘాటన

కాంగ్రెస్‌నగర్ (దుర్గాపూర్), జనవరి 8:—

"జవాహర్‌లాల్ నెహ్రూ మరి ఇకలేరు. ఆయన నిర్యాణంతో ఉత్తేజకరమైన ఆయన నాయకత్వాన్ని మనం కోల్పోయాము. జాతికి సంభవించిన విషాదానికి, తీరనినష్టానికి యీ కాంగ్రెస్‌మహాసభ గాఢసంతాపాన్ని ప్రకటిస్తున్నట్ట. గౌరవపురస్సరంగా నేడాయనకు జోహార్లు అర్పిస్తున్నాము. శ్రీమతి ఇందిరా గాంధి, వారి కుటుంబంలోని తదితరసభ్యులకు కలిగిన దుఃఖానికి ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతున్నాము" అని జవహర్‌లాల్ నెహ్రూకు జోహార్లు అర్పిస్తూ, కాంగ్రెస్ 69-వ మహాసభలో ప్రవేశపెడుతున్న తీర్మానంలో పేర్కొనడం జరిగింది.

ఆ తీర్మానంలో ఇంకా ఈ దిగువవిధంగా వున్నది: "భారత జాతీయ కాంగ్రెస్ 69-వ మహాసభలు జవహర్‌లాల్ సౌజన్య సంవిధానమైన సాధికార నేతృత్వభాగ్యాన్ని కోల్పోయినట్లే చేడు ఇక్కడ ప్రారంభమౌతున్నాయి. గాంధీమహాత్ముని అనంతరం జవహర్‌లాల్ నెహ్రూయే భారత జాతీయ కాంగ్రెసునూగాక, నజాతికి ఆయనే భారతదేశం అన్నట్టు కొనసాగింది. ఈ మహాసభలకు ఆయనసారుత్వమే ఒకమహత్తర బలసంపదగా, అన్నిసమస్యలపై సలహాలకై మనం అర్థించతగిన నాయకుడుగా ఆయన ఉండేవారు. మనకు ఆయన ఉత్తేజం కలిగించిన మహత్తర తత్త్వవేత్త, మార్గదర్శకుడైన సఖుడు. ఆయన బుణాన్ని మనమెన్నటికీ తీర్చుకొనజాలము."

స్వేచ్ఛాయుతం, సౌభాగ్యవంతం, భారత జాతీయతత్వం సమగ్రమయిన సౌమ్యవర జీవితాన్నిగడిపేందుకు అస్కారమిచ్చే భవితవ్యతాన్ని ఆయన భారత జాతీయ కాంగ్రెస్‌కు, దేశానికి ధ్యేయంగా ఆవిష్కరించారు. ఆయన చలపెట్టిన ప్రజాతాంత్రిక ప్రగతికి అదే సామాజికధ్యేయం. సామ్యవాద సమాజస్థాపనమనే ఉత్తేజకరమైన ధ్యేయాన్ని ఆయన నిర్ణయించారు. ప్రజాస్వామ్య సామాజికవ్యవస్థలో ఆ ధ్యేయ సాధనమనే మహత్తర సాంఘిక పరిణామ కర్తవ్య భారాన్నిమనం వహించాము. లక్ష్యాల సాధనకు కాంగ్రెస్ తన దృఢ సంకల్పాన్ని ప్రకటిస్తున్నది.

భారతప్రజల అపార ప్రేమానురాగాలవల్ల ఉత్తేజితులై, 17 సంవత్సరాలపాటు ప్రభుత్వాధినేతగా, దేశంలోని వైవిధ్యాలను సమన్వయపరచి అఖండజాతిగా రూపొందించడానికై ఆయన నిర్విరామకృషిజరిపి అట్టి సమైక్యజాతి అవతరించిందన్న విషయం, ఇటీవల ఈ విదేశ దురాక్రమణ యుద్ధసమయంలో అభివ్యక్తమైనది. విచ్ఛిన్న శక్తులను పారద్రోలి దేశాన్ని సమైక్యం చేయడానికి తీవ్రబద్ధమై కాంగ్రెస్ తన సేవలను తిరిగి అందించటం చేస్తున్నది.

తొలుత గాంధీజీ నాయకత్వాన, ఆ పిమ్మట నెహ్రూ అధిపత్యాన, మనదేశం సాంఘిక జీవనంనుండి వెలిపడ శాస్త్రీయ దృక్పథం సాధనలో పురోగమించింది.

జవహర్‌లాల్‌నెహ్రూ ప్రపంచ పౌరుడు. సంకుచిత జాతీయవాదానికి ఆయన వ్యతిరేకి. ఆయన చూపిన శాంతి, తాటస్థ్య, సఖ్యతా విధానాలను కొనసాగించడానికి కాంగ్రెస్ దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నది. జాతీయ సమైక్యత, అర్థికాభివృద్ధి సాంఘిక పునరుజ్జీవనం, అంతర్జాతీయ శాంతిసాధనే ఆయనకు మనం జోహార్లు అర్పించడానికి ఉత్తమ మార్గాలు.

మేరైన్ డీసెల్ ఇంజన్ల ఫ్యాక్టరీ

విశాఖపట్నంవద్ద స్థావనకు అవకాశం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 7: మేరైన్ డీసెల్ ఇంజన్ల కర్మాగారాన్ని విశాఖపట్నంలో స్థాపించడం బహుశ తథ్యం కావచ్చునని కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజ్ బహదూర్‌తో జరిపిన గోష్ఠిలో తెలియనున్నది.

అయితే ఆయన అన్నమాటల్లో యీ విషయాన్ని చెప్పలేదు కాని, యీ సంగతి ఎత్తినప్పుడు ఆయన చేసిన మందహాసం తీరుబట్టి పై విధంగా అర్థం చేసుకోవడానికివీలు కలుగుతున్నది.

ప్రస్తుత మిక్కడ యీ ఫ్యాక్టరీ స్థాపనకు ఏలుగా స్థల సేకరణ మొదలైన అంశాలపై ప్రాథమిక పరిశీలనలు జరుగుతున్నవి.

రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్

61, శంబుదాస్ వీధి, మద్రాస్-1

ప్రకటన

తేది 12-12-1964 నుండి సికిందరాబాద్, పాన్ బజార్ నందలి ఆర్. కుప్పుస్వామి, మా సబ్-స్టాకిస్టుగా పనిచేయుట లేదు. మా యజమానులైన, ది ట్రావెన్‌కోర్ రేయాన్స్ లిమిటెడ్ రేయాన్‌పురం, కేరళ, వారిచే తయారు చేయబడుచున్న ప్రేయాన్స్ రేయాన్ నూలు మరియు ప్రేయాన్స్ ట్రుమోఫోన్ కావలసిన మా పోషకులందరు ఇకమీదట తమకు కావలసిన అవసరములకు సరాసరి మాతో సంప్రదింప గోరడమైనది.

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ పుష్య శు॥ షష్ఠి శనివారం

1965 సం॥ జనవరి 9 శనివారం శు॥ షష్ఠి ప. 2-20; ఉత్తరాభాద్ర (పూర్తి); వర్జ్యం సా. 4-23 ల 6-3 కు.

శు॥ సప్తమి జనవరి 10 ఆదివారం శు॥ సప్తమి ప. 2-36; ఉత్తరాభాద్ర ఉ. 7-24; వర్జ్యం సా. 7-35 ల 9-13 కు.

ఆంధ్రపత్రిక

ఒరుదేయువి యొనరించిన
నెరవర యప్రియము లన మనంబునకుం దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ పుష్య శు॥ షష్ఠి
శనివారం

ఆర్థిక తీర్మానం

దేశ ఆర్థికపరిస్థితిపై దుర్గాపూర్‌లో కాంగ్రెసు కార్యవర్గం, విషయ నిర్ణయ సంఘం ఆమోదించిన తీర్మానం విశిష్టమైంది. ఎందుచేతనంటే, ఇందులో అఖిల భారత కాంగ్రెసు ఇంతవరకు దేశంలో వ్యవసాయరంగానికి సంబంధించి చేసిన కృషి అంతా వ్యర్థమైపోయిందని, లక్ష్యసాధన సిద్ధించలేదని గుర్తించింది. ఇది గొప్ప విషయం. ఇంతవరకు మూడు ప్రణాళికలు అమలుజరిగి, నాల్గో ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్న సందర్భంలో ఈ వైఫల్యాన్ని గమనించినందుకు కాంగ్రెసును అభినందించవలసిందే.

అయితే ఈ వైఫల్యాన్ని సరిదిద్దుకుని, సాఫల్యాన్ని సాధించడానికి తీర్మానంలో ఉద్దేశించిన పద్ధతులు ఎంతవరకు సవ్యంగా వున్నాయి; ఆలోచనలు ఎంతవరకు సబబుగా వున్నాయన్నది వేరే విషయం. ఆ పద్ధతులు, ఆలోచనలు మనకు నచ్చవచ్చు; నచ్చకపోవచ్చు. కాని అసలు పరిస్థితిని గుర్తించడం జరిగింది.

వ్యవసాయరంగం తగినంతగా అభివృద్ధి చెందనప్పుడు, తక్కిన రంగాలలో ఎంత అభివృద్ధి సాధించినా వృథా అయిపోతుంది. ఏ దేశంలోనైనా వారే అభ్యుదయమంతటికీ వ్యవసాయ రంగంలో అభివృద్ధి పునాదివంటిది. తక్కిన అభివృద్ధి సాధం అంతా ఆ పునాదిమీదే లేవవలసివుంటుంది; కాని పక్షంలో అది సరిగావుండదు.

ఇంతవరకు ఈ అభివృద్ధి సాధించడానికి కొన్ని పద్ధతులను అనుసరించడం జరిగింది. వీటిలో భూసంస్కరణలు ఒకటి. అయితే ఇప్పుడు కాంగ్రెస్ తలపెట్టిన తీర్మానం ఈ సంస్కరణల చరిత్రనుగూర్చిగాని, అందువల్ల దేశంలో ముఖ్యంగా వ్యావసాయిక ఉత్పత్తి రంగంలో ఏర్పడ్డ పరిణామాలనుగాని, వివర్యాసాలనుగాని సమీక్షించలేదు, పైగా తీర్మానం ధోరణిచూస్తే ఆ సంస్కరణల ఆవశ్యకత తీరలేదన్న భావం కాంగ్రెస్‌లోగాని, ఆ సంస్థ ద్వారా ప్రభుత్వాన్ని నడుపుతున్నవారిలోగాని తొలగలేదని విశదమవుతున్నది. కానిచక్కంలో మూడవ ప్రణాళిక పూర్తి అయ్యేప్పటికల్లా ఈ సంస్కరణల తతంగాన్ని పూర్తిచేయాలని ఎందుకంటారు?

మరి ఈ సంస్కరణలు ప్రారంభమైనప్పటినుంచే దేశంలో వ్యవసాయరంగంలో వైక్లిష్యం ప్రారంభమైనట్లు వాటిచరిత్ర పరిశీలించిన వారికెవరికైనా అవగతమవుతుంది. సంస్కరణలు అమలుజరుగుతున్న కొద్దీ వ్యవసాయ రంగంలో ఉత్పత్తి తగ్గిపోతూ వచ్చింది; ఇందుకు కారణం ఏమిటో కాంగ్రెసు సంస్థగాని, కాంగ్రెసు నాయకులుగాని పట్టించుకొని ఆలోచిస్తున్న జాడ కన్పించదు.

ప్రఖ్యాత ఆర్థికవేత్తలు వ్యవసాయరంగంలో ఈ పరిస్థితి ఏర్పడిదానికి కొన్ని కారణాలు చెబుతున్నారు. భూ సంస్కరణల మూలంగా వ్యవసాయ రంగం సరిదైన యాజమాన్యం లేనిదై పోయిందని, యాజమాన్యం నెరపగల సమర్థులు ఆ రంగం నుంచి తప్పుకున్నారని అంటున్నారు, సరిదైన యాజమాన్యం లేకనే వ్యవసాయం సత్ఫలితాలు ఇవ్వడం లేదంటున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెసు పెద్దలు గమనించినట్లు లేదు. దీన్ని గమనించకుండా ఏమి చేసినా అది విపరీతాలనే తెచ్చిపెడుతుందిగాని సత్ఫలితాలనుమాత్రం ఇవ్వదు.

ముందు ఈ విషయం సరిదిద్దుకోకుండా వ్యావసాయిక పరిశ్రమల స్థాపననుగూర్చి ఆలోచించి లాభం లేదు. తీర్మానంలో చెప్పినట్లు "ఎగ్రో-ఇండస్ట్రియల్ కార్పొరేషన్" లను నెలకొల్పడంవల్ల మరికొంతమందికి పెద్ద ఉద్యోగాలు లభించవచ్చునేమోగాని, చివరకి అది కూడా సమాజవికాస కార్యక్రమంలాగా నిస్తేజమైనదై నామమాత్రంగా మిగిలిపోవచ్చు. గ్రామాలలో పరిశ్రమలు స్థాపించవద్దని ఎవరూ అనరు; కాని అందుకు ఇది పద్ధతా అన్నదే ఆలోచించుకోవాలి. ఉద్యోగులవల్ల, ఉద్యోగులు నిర్వహించే సంస్థలవల్ల ఏమైనా జరుగుతుందా అని ప్రశ్నించుకోవాలి.

మన ప్రణాళికలలోవున్న పెద్దలోపం, ప్రజలను ఆ ప్రణాళికలు ఉత్తేజితులను చేయలేకపోవడంలో, నమికరించలేకపోవడంలో, పైగా వారిలో ఒక విధమైన వైముఖ్యం ఏర్పడేట్లు చేయగల్గడంలోనే వుంది. ఈ లోపాలు సవరించుకోడానికి ఇప్పటి తీర్మానం ఎంతవరకు పనికివస్తుంది, లేక ఇతర తీర్మానాలు ఎంతవరకు ఉపకరివస్తాయి-అన్న విషయాన్ని ఆలోచించుకుంటే, మనం ఇంకా సదుద్దేశాలస్థాయి దాటి సత్కార్యాచరణస్థాయిలో ఎడలేకపోతున్నా మనిపిస్తుంది.

శాస్త్రి, సుబ్రహ్మణ్యంలతో ముఖ్యమంత్రుల చర్చలు

ఆహారపరిస్థితి విషయమై

ఉదగమండలం, జనవరి 8: నంబాలు, రాజప్పన్, మహారాష్ట్రి, మధ్యవర్తి ముఖ్యమంత్రులు నిన్నరాత్రి ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మరి రాష్ట్రాలలోని ఆహారపరిస్థితినిగూర్చి చర్చించారు.

ఈ సమావేశం గంటన్నేపు జరిగింది అందులో వారు ఆహారధాన్యాల అంతరరాష్ట్ర రవాణాకు సంబంధించిన సమస్యలను చర్చించారు.

చర్చలను కొనసాగించటానికి ఒకటి లేక రెండురోజుల్లో రాష్ట్రాల ఆహారమంత్రులు మళ్ళీ కేంద్ర ఆహారమంత్రిని కలుసుకోవచ్చును.

ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో సమితి సాయం

సమితి కార్యాలయం, జనవరి 8: ప్రకృతి విపత్తులకూ వైపరీత్యాలకు గురిఅయిన దేశాలకు సహాయం చేయటంలో సమితి ఇతోధికపాత్ర వహించాలని ప్రధాన కార్యదర్శి ఉథాంట్ సూచించారు.

తక్షణసహాయం సంపేందుకు ఆయన డాలర్ల వరకూ సమితి నిధిలోంచి వాడే అధికారం ఇమ్మన్నారు. ఏ దేశానికైనా ఒక్క విపత్తుకు ఇచ్చే గరిష్ఠమొత్తం 20 వేల డాలర్లు వుండాలని ఆయన సర్వప్రతినిధిసభకు సమర్పించిన ఒక నివేదికలో కోరారు.

ఆంధ్ర రాజధానిలో జరిగిన జాతీయకార్మికమహాసభసమీక్ష

భారత జాతీయ ట్రేడు యూనియన్ కాంగ్రెసు 15 వ వార్షిక మహాసభలు గతమే నెలలో జరుగనున్నవి. మన ప్రియతమ నాయకుడు పూజ్య వెంగళరావు ఏకగ్రీవమైన కారణాన వారుండా నడిపి. అవి డిసెంబరు 27 నుండి 31 వ తేదీవరకు జరిగినవి. నాడు దేశానికీ, ప్రపంచానికీ పొరిటియైన సందిగ్ధస్థితి మరణిస్తే ఈ మహాసభలకు పక్షం రోజులకుముందు ప్రపంచంలోనూ, భారతదేశంలోనూ ప్రజాసామ్య కార్మిక రంగానికి పొరిటిగా నిలచిన శ్రీ జి. డి. అంబేద్కర్ మరణించారు. వారి మృతి చిన్నాంగా నిజాం కాలపు లాయిలో ప్రత్యేకంగా నిర్మించిన "అంబేద్కర్ నగర్"లో ఈ మహాసభలు జరిగాయి. దేశం నలు మూలలనుండి తొండుచేలమంది ప్రతినిధులూ, అప్పీనితులూ విచ్చేశారు. ఏకంగా కార్మిక సంఘాలకు చెందినవారు. బనారస్ కాన్పులు సభ్యులలో 200 మంది విచ్చేశారు. అమెరికా కార్మిక సమాఖ్య ప్రతినిధిగా శ్రీ విక్టరీ డుగాస్పియా రాజాలర్, సంయుక్త కార్మిక సమాఖ్య అధ్యక్షులు శ్రీ దేవన్‌నాయర్, యుగోస్లావియా కార్మిక సంఘాల తరపున శ్రీ జోవోవిచ్‌రోమెన్, స్వీడన్ కార్మిక సమాఖ్య తరపున శ్రీ బి. ఓ. కార్లసన్, అంతర్జాతీయ కార్మిక సమాఖ్య తరపున డైరెక్టరు శ్రీ వి. కె. ఆర్. మీనన్ గారూ కార్మిక విద్యాసంబంధాలు శ్రీ ఆర్. ఎ. యుల్. పి. కామార్, అంతర్జాతీయ స్వేచ్ఛా కార్మిక సంఘాల సమాఖ్య తరపున శ్రీ సోరోవన్‌గారలు నిజేత కార్మిక సంఘాల ప్రతినిధులుగా జాతీయ ప్రతినిధులూ పాల్గొన్నారు. భారత ప్రభుత్వ కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మహాసభలో పాల్గొని ప్రసంగించారు. మహారాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శాంతిలాల్ షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిగారలు పాల్గొన్నారు. మహా సభలకు పార్లమెంటు సభ్యులు అధ్యక్షులుగా ఉండిన శ్రీ కాశీనాథ్ పాండే అధ్యక్షత వహించారు. కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా మహా సభలకు ప్రారంభించారు. ప్రధాని శాస్త్రి, కామరాజ్, కేంద్రమంత్రులూ శుభాకాంక్షలు పంపారు.

లంక భారతీయులు

మహాసభ చర్చించిన విషయాలలో మొట్టమొదటిది శ్రీలంకనుండి వలస రావలసిన భారతీయులు సమస్య. భారత శ్రీలంక ప్రభుత్వాలమధ్య ఇటీవల భారతీయుల తరలింపును గూర్చి జరిగిన ఒడంబడికను మహాసభ జరపరించింది. ఈ అంగీకారమును గూర్చి ఇంటిలా బయటా చెలరేగే చర్చను ఈ మహాసభ ఖండించింది. అయితే ఈ ఒప్పందంవలన కొంత సంవత్సరాలలో భారత దేశానికి వలస వచ్చే సుమారు 5 లక్షల భారతీయులకోసం ఎక్కువమంది టీ, రబ్బరు తోటలలో పనిచేసే కార్మికులు కావున వారికి కొరకు తగినన్ని ఉద్యోగాలను ఇప్పటినుండే తోట పరిశ్రమలో కల్పించుటకు భారత ప్రభుత్వం పథకాన్ని రచించాలని సూచించింది. అయితే వారందరికీ పూర్తి పని కల్పించుటకు ప్రభుత్వ రంగంలోగాని, సహకార రంగంలోగాని తగు ధన సహాయాన్నిచ్చి తోటలను వెంకట్టి వారికి ఉద్యోగావకాశములను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది.

ధరలు

ధరలూ, ప్రభుత్వ ధరల విధానంపై నడిచిన కార్యవర్గ తీర్మానం ఇటు జనరల్ కౌన్సిలులోనూ, అటు ప్రతినిధుల సభలోనూ విస్తృతమైన చర్చలకు తావిచ్చింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని సమర్థించగా ఇరువురు అయినవి. నేడు ప్రబలిన తిండి గింజల కొరత, మన వర్తమాన ఆర్థిక వ్యవస్థలో కొంతకాలంపాటు నిలచి ఉండుట తథ్యమని మహాసభ భావించింది. అందువలన ఇట్టి పరిస్థితిని నివారించుటకు జీలుగ చిట్కాలు గాక, దీర్ఘకాలికమైన నివారణ పథకం అవసరమని మహాసభ స్పష్టం చేసింది. 1959 లో దిల్లీలోని మహాసభలో నాగరిక ప్రాంతాలలో 'రేషనింగు'ను ప్రవేశపెట్టవలసినదిగా ఈ కార్మిక సంస్థ ప్రభుత్వాన్నికోరింది. కాని ప్రభుత్వం ఉపేక్షించింది. తత్ఫలితంగా తిండి గింజల కరువు వేడు 'పరిగిపోయి, ధరలపాటు తీవ్ర రూపం ధరించింది. రాబోవు పది సంవత్సరాలపాటైనా నాగరిక ప్రాంతాలలో 'రేషనింగు'ను ప్రవేశపెట్టాలి. తద్వారా ధరల పెరుగుదల నిరోధించుటకు ప్రభుత్వానికి కనకాశం ఉంటుంది. మహా ద్రవ్యోల్బణ కాలాలమైన లక్షిన్నర సంవత్సరాలలో తిండిగింజల కొరత ఏర్పడినచో గోధుమబట్టుపై రోకటి పోటువలె ధరలు అధికంగా పెరిగి జీతాల విలువ నశిస్తుంది. భారత ప్రభుత్వ ద్వైపక్ష సమావేశంలో 300 కార్మికులున్న ప్రతి పరిశ్రమలో నిత్యావసరాలైన బియ్యం, గోధుమలు, పప్పులు, బూమెలు, వంచదార, బట్టలు, కిరోసిన్ సదర్భాలను చవక ధర దుకాణాల ద్వారా యజమానులు సరఫరా చేయాలని, జరిగిన ఏకగ్రీవ విగ్రహం అమలు జరగలేదు. ఇట్టి నిర్ణయాన్ని అమలుచేస్తూ చట్టాన్ని ప్రవేశపెట్టనని ప్రభుత్వం చెప్పడమేగాని, కార్యాచరణలేదు. అట్టి చట్టాన్ని తక్షణం అమలుచేస్తూ చవకధర రేషనింగు దుకాణాలను వెంటనే నెలకొల్పాలని, దేశంలోని నాగరిక ప్రాంతాలన్నిటిలోనూ ప్రభుత్వ లాభ వ్యాపార సంస్థ అజమాయిషీలో రేషనింగు ప్రవేశపెట్టి తిండి గింజలను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

వ్యవసాయ కార్మికులు

తిండిగింజల కరువు, ధరల ధరలూ ప్రస్తావించుటతోపాటు ఆహార అధికోత్పత్తిని గూర్చి కూడ మహాసభ చర్చించింది. వ్యవసాయంలో పని చేస్తున్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించవలసినదనీ, దాదాపు అన్ని రాష్ట్రాలలో అవి అమలు కాలేదు. ఈ కనీస వేతనాలను సరఫరా చెయ్యగల కార్యక్రమాలను సూచిస్తూ అష్ట సూత్ర ప్రణాళికను మహాసభ రూపొందించింది. అధిక ఆహారోత్పత్తి జరిగితేనేగాని తిండికొరత పరిష్కారం, ధరలు అగ్గిట జరుగదు. ఇంతవరకూ ప్రభుత్వ వ్యవసాయ విధానాలలోని లోపాలే వేడి దుర్మతికి కారణమని మహాసభ ప్రభుత్వానికి నిర్మొహమాటంగా హెచ్చరించింది.

రాబడి పరిమితి

భూపరిమితి గరిష్ఠ పరిమితిని అంగీకరించారు. పట్టణాలలో ఆదాయానికి కూడా పరిమితిని అంగీకరిస్తున్నారు. ధన కేంద్రీకరణ జరుగకుండా పరిశ్రమలోఉండే ఆదాయాలకు గూడ గరిష్ఠ పరిమితిని నిర్ణయించారు. ఎట్టి పరిస్థితులలోనూ చిట్ట చివరి కార్మికుని కిచ్చే వేతనముకంటె పదిరెట్లకన్న ఆ పరిశ్రమలో ఏ అధికారికైనా, నిర్వాహకునికైనా ఉండరాదని గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలని ప్రభుత్వాన్ని మహాసభ కోరింది. సామ్యవాద నిర్మాణాని కిది తొలి మెట్టుగా మహాసభ ఈ తీర్మానం వర్ణించింది.

ఉపసంహారం

బోనస్సు కమిషను సిఫారసులు మనలు చేస్తూ, చట్టాన్ని తక్షణం ప్రవేశపెట్టవలసిన్నీ, బోనస్‌బింగు పిజెస్సీ పద్ధతిని రద్దు చేయాలనీ కార్మికులను భర్తరఫు చేసే ఎడల యజమానుల నిర్బంధాన్ని తీవ్రతరపరచి అధికారం కోర్టులకుండేలాగున పారిశ్రామిక తగాయిదాల చట్టాన్ని సవరించాలని, బనస వ్యయ సూచిని యథార్థంగా మయావసలాలను పరిగణించి సవరించాలనీ పారిశ్రామిక కార్మికులకు నిర్బంధంగా గృహ వసతిని కల్గిస్తూ, శాసనం చేయాలనీ మహాసభ తీర్మానించింది. అరిలో మహాసభ అనురుల్లైన పండిత నెహ్రూ, బండేకర్‌గార్లకు శ్రద్ధాంజలి ఘటించింది.

అగ్ర నాయకులు శ్రీ ఖండూభాయి దేశాయి ప్రతినిధుల నుద్దేశిస్తూ "ఒక్క కార్మికులే అభివృద్ధి అయితే దేశం అభివృద్ధి అయినట్లే అని భావించుట పొరపాటు. దేశంతోపాటు కార్మికులు అభివృద్ధి కావాలి. అందుచేత కార్మికులు దేశాభివృద్ధికి కృషిచేస్తూ తమ అభివృద్ధిని సాధించుకోవాలి." అంటూ ఉద్బోధించారు. మృష్టాన్న భోజనం పొట్టరాబాబు సిద్ధాంతానికి అంతా ముగ్ధులయారు. కర్ణపేయమైన గజవాహిని లా లెంగులో సాగిన సంబోధన్యుగారి తెలుగు ఉపన్యాసం ఆంధ్రేతరులను గూడ పులకితులను చేసింది.

శ్రీ వేదుల జగన్నాథరావు

ఉపాధ్యక్షుడు

(ఆంధ్రప్రదేశ్ భారతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు)

వ్యవసాయ పరిశ్రమల వృద్ధికి కార్పొరేషన్‌లు

రాష్ట్రాలకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సూచన: అధికాహారోత్పత్తికి ప్రాధాన్యం

దుర్గాపూర్, జనవరి 7:

ప్రతిరాష్ట్రంలోను, "వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్" లను స్థాపించాలని, కాంగ్రెస్ కార్యవర్గం నేడు ఆమోదించిన, ఆర్థిక సాంఘిక విధానానికి సంబంధించిన తీర్మానం కోరింది.

సామ్యవాద లక్ష్యాన్ని శీఘ్రంగా సాధించేందుకుగాను, మరింత "సాహసోపేతమైన నాల్గవ ప్రణాళిక"ను అమలుజరపటంకోసం, ఎక్కువ ప్రయోజనకరమైన సాంఘిక, ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టాలని 2500 సదజాలంతోగూడిన యీ తీర్మానంలో కాంగ్రెస్ కార్యవర్గం సూచించింది.

నాల్గవ ప్రణాళిక స్వరూపం, మొత్తంమీద, ప్రజాస్వామ్యసామ్యవాదంతాలూ-భువనేశ్వర్ తీర్మానంలో పొందుపరచబడిన ఆశయాలు సిద్ధాంతాల ప్రాతిపదిక ననుసరించి రూపొందించబడతాయి.

విషయనిర్ణయ సంఘము, మహాసభకు సమర్పించనున్న "ఆర్థిక సాంఘిక నిధాన" మనే ఈ తీర్మానం వ్యవసాయాన్ని సత్వరం అభివృద్ధిపరచవలసిన అవసరాన్ని గురించి ఉద్ఘాటించింది. ఈ లక్ష్యాన్ని సాధించటానికి అనుసరించవలసిన చర్యలనుగూడా వివరించింది.

వ్యవసాయ అభివృద్ధికి, తత్సంబంధమైన దితర పరిశ్రమలకు కావలసిన యంత్రసామగ్రి, పరికరాలను ఉత్పత్తిచేయటానికి పబ్లిరాష్ట్రాల్లోను 'వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్ల'ను స్థాపించాలని గూడా ఈ తీర్మానం పేర్కొన్నది.

"పెద్దపెద్ద నగరాల్లోను, రద్దీగాఉండే మరికొంత యితర ప్రాంతాల్లోను పరిశ్రమల విస్తరణను ఆరికట్టాలి.

గ్రామీణప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పటానికి నూతన పారిశ్రామిక వాతావరణాన్ని కల్పించాలి. పరిశ్రమల వ్యాప్తికి చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ, వ్యాపారరంగాల్లో, ఎందులో అయినప్పటికీ వాల్గన ప్రణాళికకు సాధన సంపత్తిని కేటాయించటంలో, తగుమోతాదులో అత్యావసరమైన సరుకుల ఉత్పత్తి ఒక ముఖ్యమైన పరిశీలనాంశం కావాలి. అయితే ప్రణాళిక ఆశరుకు ఒక కనీసపు జాతీయ ప్రమాణాన్ని స్థాపిస్తామని ప్రజలకు వాగ్దానం యిచ్చియున్నాము, కాబట్టి ఆ వాగ్దానాన్ని నాలావరకు నవరం చేయాలన్నట్లయితే యీ విషయానికి ప్రాధాన్యం యివ్వవలసి ఉంటుంది." అని ఆర్థిక తీర్మానం వివరించేసింది.

భూ సంస్కరణలు: 'వ ప్రణాళిక ఆశరుకు పూర్తి కావాలి'

భూసంస్కరణలను గురించి ప్రస్తావిస్తూ, దాదాపు అన్ని రాష్ట్రాల్లోను తగు విధమైన శాసనచర్యలు జరిగాయనీ, మూడవ పంచాయితీ. వ్యాపారకేంద్రము. దామలచెఱువు పబ్-పోస్టాఫీసుక్రింద 7 బ్రాంచి ఆఫీసులున్నాయి; 30 కంటే ఎక్కువ పల్లెలు వున్నాయి. ఈ పబ్-పోస్టాఫీసులో జాబులు కొనుగోలు, బట్వాడా ఎక్కువగా వుండటము తత్సంబంధమైన అధికారికు తెలుసుకూడా.

పల్లెలకు జాబులు బట్వాడా చేయుటకు ఒకే ఒక పోస్టుమన్‌ను నియమించుటచే, చిరునామాదారులకు జాబులు సరిగా అందటము లేదు. కాబట్టి మరియొక ఇ. డి. డి. ని నియమించుటయో, లేక పోతే మరికొందు బ్రాంచి పోస్టాఫీసులను-తూర్పు పల్లెలకు ఒకటి, పడమటి పల్లెలకు ఒకటి ఏర్పాటు చేసిన బాగుండును. ఈ బ్రాంచి పోస్టాఫీసులను ఏర్పాటు చేయునప్పుడు, బ్రాంచి పోస్టు మాస్టర్లు కోరినట్లుగా వారి స్వగ్రామాల్లో గాక, ప్రజాభిప్రాయం మేరకు అందరికీ అనుకూలస్థలములో వాటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. దామలచెఱువు పబ్-పోస్టాఫీసులో కార్డులు, కవర్లు కరువు త్వరలో తీర్చుదురని అధికారులను అర్థిస్తున్నాను.

ఎస్. వెంకటామానాయుడు.
(దామలచెఱువు.)

* * *

పుత్తూరు బ్లాకు

అర్యా, ఇంతకు పూర్వం ఈ బ్లాకు తిరిగి ఫిర్కాలతో పరిమితంగాయుండి రోడ్లు, చెరువులు గుంటలు రిపేరువిషయంలోనేమి, కైగలు కిచ్చే సహాయము విషయంలోనేమి కొంత అభివృద్ధిని సాధించుమనుండెడిది. కాని కొన్ని బ్లాకులు తగ్గించాలనే, ప్రభుత్వ విధానం ఈ పుత్తూరు బ్లాకుపైనపడిన, హరిబ్లాకును కూడ యిందులో కలపడంవల్ల 5, 6ఫిర్కాలు ఒకటిగాచేరి, ఎన్నో గ్రామాదులు యిందులో యిమిడియే ఒక్కఅభివృద్ధిరూపమైన ఏపనీనా సాగినట్లు కనబడడం లేదు. కారణమేమనగా, అన్నిబ్లాకులకు సమానమైనట్లు ఈ బ్లాకునకు డబ్బు (గ్రాంటు) కేటాయించడం, అది యేమూలా ఖర్చుపెట్టాలో అధికారులకు గోచరించక తికమకపడుచున్నట్లు తెలియుచున్నది. అన్నిబ్లాకులు సమానమనేప్పుడు బ్లాకుల తగ్గింపును, ఇటువంటి వెనుకపడిన బ్లాకులపైనే రుద్దడం యెంతో విచారకరం. అంతేగాక యిటువంటి బ్లాకుకంటే ముందు స్థానిమ్యా అధికారులపాలన ఎంతోమేలనిచ్చు. నా ఈ బ్లాకులో కొంత భాగాన్ని తగ్గించి యితర బ్లాకుల్లో కలపడం మంచిది. లేనంటే రెట్టింపు గ్రాంటులు అయినా యివ్వడం మంచిదని కోరుచున్నాను.

దువ్వూరు రంగారెడ్డి,
(సోమారెడ్డి కండ్రిగ, పుత్తూరుతాలూకా)

పాకిస్తాన్‌తో బియ్యం బేరం

పరటా పద్ధతిని మరో 50 వేలు టన్నులు

న్యూఢిల్లీ, జనవరి 8: పాకిస్తాన్‌నుంచి పరటా పద్ధతిని మరో 50 వేల టన్నుల బియ్యం దిగుమతికి భారతదేశం సంకల్పించింది.

బహుశా ఇందు విషయమై రేపు రావల్‌పిండిలో మంతనాలు ప్రారంభం కావచ్చు. అఖిలభారత సంయుక్త కార్యదర్శి శ్రీ వై. ఎస్. షా నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నిన్న ఇందుకోసం కరాచీకి బయలుదేరి వెళ్ళింది. అక్కడనుంచి వారు రావల్‌పిండికి పోతారు.

ఇప్పుడు ఈబేరం కుదిరితే, పాకిస్తాన్‌తో ఎట్టి విధంగా రెండోసారి ఒప్పందం చేసుకున్నట్లు అవుతుంది.

పూర్వపు ఒప్పందం క్రింద బియ్యాలకి వున్న బియ్యమువంతూ పాకిస్తాన్ సరఫరా చేసింది.

శ్రీమతి ఇందిరాగాంధి

కలకత్తా, జనవరి 8: సమాచార, రేడియో శాఖల మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం ఇక్కడినుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ముఖ్య సవరణ

7 వ తేదీ 'ఆంధ్రపత్రిక'లో ధనశేష్యరం అనుకట్ట పరిశీలనగురుం ఏరాటుపై డా॥ కె. ఎల్ రావు చేసిన వ్యాఖ్యలలో 4 వ పేరాలో "అయితే ప్రస్తుతపు అనుకట్ట పడదనికూడా డా॥ రావ్ భావిస్తున్నారు" అని పొరపాటు వచ్చినది, దానికి బదులుగా "అయితే ప్రస్తుతపు అనుకట్ట ఉపయోగపడదనికూడా డా॥ రావ్ భావిస్తున్నారు." అని పాఠకులు గమనింపగోరుతున్నాము.

(సవరణలకు ఆఖరయ్యేలోగా అని పూర్తి కావాలని యీ తీర్మానం సిఫార్సు చేసింది.

"యాజమాన్యపాక్కు స్వీకరించగాని, లేక భూమిని శాశ్వతంగా ఆక్రమించిగాని ఉన్న వ్యవసాయదారులు ఆర్థిక, సాంకేతిక సరుకు అవసరాలు తీర్చటానికి తగువిధమైన సహకారయంత్రాంగాన్ని నెలకొల్పాలి.

జాతీయోక్క ఆర్థికపరిస్థితిని మెరుగుపరచటానికి ప్రభుత్వం యిదివరకే అనుసరిస్తూవస్తున్న విధానాలను తీసుకున్న చర్యలను ఉదహరించి, మన్నే సంవత్సరంలో వ్యవసాయ, పారిశ్రామికరంగాల్లో ఉత్పత్తి శీఘ్రంగా వృద్ధిచెందగలదన్న ఆశాభావాన్ని ఈ తీర్మానం వ్యక్తపరచింది.

ఆహార పంపిణీకి సమగ్రపథకం

దేశంలో ఆహారపరుకులను పంపిణీ చేయటానికి ఒక సమగ్రమైనపథకాన్ని రూపొందించాలని అర్థికతీర్మానం, ప్రభుత్వాన్ని కోరింది. కేంద్రప్రభుత్వము, రాష్ట్రాలు, ఆహారపంపిణీ సమస్యలు జాతీయదృష్టితో వ్యవహరించాలని సూచించింది.

ఆహారపు కొరతను పరిష్కరించటానికి ప్రభుత్వం తీసుకున్న విధికార్యక్రమాలతోపాటు, ఈ సంవత్సరం పరిపంట బాగావండి ఉండటాన్నిబట్టి, ఇప్పుడు కనిపిస్తున్న చిక్కులు, కేవలము తాత్కాలికమేనన్న అభిప్రాయాన్ని సమర్థిస్తున్నట్లు ఈ తీర్మానం వ్యక్తం చేసింది.

వరిపొలానవడ్డలని మెరుగుపరచవలసిన అవసరాన్ని ఉద్ఘాటిస్తూ ప్రభుత్వం నిర్వహించే సమస్తమైన కార్యక్రమాలపాలోను, ఫలితాల విషయంలో బాధ్యతను నిరూపించేందుకు గట్టి పట్టుదలతో వ్యవహరించాలనికోరింది.

భువనేశ్వర్ తీర్మానం ప్రాతిపదికపై 4 వ ప్రణాళిక

ప్రజాస్వామ్య, సామ్యవాదానికి సంబంధించిన భువనేశ్వర్ తీర్మానంలోని ఆశయాలు, సిద్ధాంతాలు ప్రాతిపదికగా తీసుకొని నాల్గవ ప్రణాళిక స్వరూపాన్ని రూపొందించాలని పేర్కొడ్డబడిన ఆర్థిక సాంఘిక విధానంపై కాంగ్రెస్ కార్యవర్గపు ముసాయిదాలో సూచించబడ్డది.

నాల్గవ ప్రణాళికలో వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యాన్ని యివ్వనుండటంతోపాటు ఉక్కు, నాన్‌ఫెరస్-ఇనుముకాని యితర లోహాలు-రసాయనిక ద్రవ్యాలు. సిమెంటు మొదలైన పాలిపదికి పరిశ్రమలను తగినంతగా అభివృద్ధి పరుస్తేనే దేశంయొక్క అభ్యున్నతికి దోహదం కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలని యీ ముసాయిదాఉద్ఘాటించింది.

సాంకేతిక విషయాల్లో దేశం లేవ నిపుణులు మీద ఆధారపడడం జాతీయ పునర్నిర్మాణానికి సంబంధించిన శాస్త్రీయ సాంకేతిక కార్యక్రమాలకు ఏలైనంత ఎక్కువమద్దతును యివ్వాలని కోరటం యీ ముసాయిదాలోని మరికొన్ని ముఖ్యాంశాలు.

ఇంకా పరిపాలనా యంత్రాంగాన్ని మెరుగుపరచటం అనివీలిని అణచివేయటంగుర్తుధనాన్ని వెలికితీయటలాంటి చర్యలద్వారా అభివృద్ధి పథకాలు ఆర్థిక సుస్థిరతలను సాధించటం ప్రధాన కర్తవ్యంగా యీ ముసాయిదా ఉదహరించింది.

దినఫలం

9-1-1965 శుక్రవారం.

[శక సం॥ 1886 పౌష మాసం 19]

మేషం:

(అశ్వి, భర, కృ, 1 పా)

వృత్తి వ్యాపారాల్లో అధికవ్యయం జరగడం వలన అర్థాంగంగా బలిదురావచ్చును. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉంటాయి. పొలాసుతోకూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. పుణ్యకార్యాలు చేస్తారు. భరణీనక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం:

(కృత్తి, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)

అర్థికవ్యవహారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. భాగస్వాములతోకలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగాచేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. రోహిణీనక్షత్ర జాతకులకుమాత్రం బాగా వుండదు.

మిథునం:

(మృ 3, 4 పా, ఆర్ద్ర, పున, 1, 2, 3 పా)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా సాగిపోతాయి. మిత్రుల వ్యవహారాల్లో జోక్యంచేసికొని విజయం సాధించగలరు. ఆరోగ్యం సంతృప్తికరంగా వుంటుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం:

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

వృత్తివ్యాపారాల్లో మీకు ఆందోళన కలిగించిన పరిస్థితులు చాలవరకు తొలగిపోవడమువలన మాన

కాంగ్రెస్ విషయ నిర్ణయ సంఘంసభ ప్రారంభం

దుర్గాపూర్, జనవరి 7: 69 వ కాంగ్రెస్ మహాసభ తాలూకు విషయ నిర్ణయ సంఘం సమావేశం నేటి మధ్యాహ్నం మూడింటికి ప్రారంభమైంది.

ఇప్పుడు ఈ సంఘం కార్యవర్గం జాతీయ, అంతర్జాతీయ విధానాలనుగూర్చి ఆమోదించివున్న తీర్మానాలను పరిశీలిస్తున్నది.

ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది. నేడు ఇది వందేమాతరం గీతంతో ప్రారంభమైంది.

విషయనిర్ణయ సంఘం సమావేశం జరగడానికి ప్రత్యేకం పెద్దపందిరి వేశారు. ఇందులో దాదాపు 10 వేలమంది కూర్చోవచ్చు. ఇందులో ఈ సమావేశం ఆరంభమైంది.

వేదికను మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ పటాలతో అలంకరించారు. రైతు కుటుంబాలు పనిచేస్తున్నట్లు వున్న చిత్రాలతోకూడా వేదిక అలంకరించబడింది.

రాజగోపాలన్ స్థానానికి ఎన్నిక కార్యక్రమం

దుర్గాపూర్, జనవరి 7: శ్రీ సి. రాజగోపాలన్ మృతివల్ల కాంగ్రెస్ కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీస్థానానికి సభ్యుడిని ఎ. వి. సి. సి. సభ్యులు ఎన్నుకొనేమిత్తం ఎన్నిక కార్యక్రమాన్ని వేదిక్కడ ప్రకటించారు.

ఈ నెల 8 వ తేదీ సాయంత్రం 7గంటల వరకు నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చు. నామినేషన్ పత్రాలను పరిశీలన, ఉపసంహరణ 3వ తేదీ జరుగుతాయి. అవసరమైతే పోలింగ్ 10వ తేదీన ఉదయం 10 గంటలనుండి 1 గంటలోగా జరుగుతుంది.

లజపతిరాయ్ శతజయంతి

లాలా లజపతిరాయ్ శతజయంతిని గురించి నివసుయిన్నయసభముందు ఈ క్రింది తీర్మానం చర్చకు వస్తున్నది.

"మన మహా నాయకులలో ఒకరైన లాలా లజపతిరాయ్ శతజయంతి ఉత్సవాలు ఈ సంవత్సరంలో జరుగనున్నవి. ఈఉత్సవాలను పెద్ద ఎత్తున జరపడానికి ఏర్పాట్లు జరుపబడుతున్నందుకు కార్యవర్గం సంతోషిస్తున్నది.

చిన్న రైతులకు ప్రత్యేక సహాయం

"ఆర్థికాభివృద్ధిద్వారా ప్రజలకు అవసరాలు, వివాసాసౌకర్యాలుకల్పించేవిషయంలోవిద్యుత్ ధర్మాన్ని ప్రభుత్వాలు నెరవేర్చడంవలెనే, వివిధ ప్రదేశ్, జిల్లాకాంగ్రెస్ కమిటీలకు, జాతీయ పునర్నిర్మాణమనేది ప్రధాన కర్తవ్యంగా కాంగ్రెస్ భావిస్తున్నది" అని కాంగ్రెస్‌వాదులు కర్తవ్యం అనే తీర్మానంలో ఉద్ఘాటించడం జరిగింది. ఆ తీర్మానం ఇంకాంతా పేర్కొంటున్నది: "ఈరెండు కర్తవ్యాలను సమన్వయపరచి చేపట్టాలి. ఏక కాలంలో ఒకదాని వెనవే మరొకదానిని అమలుజరుపాలి. అందుకొరకై అన్నివర్గాల ప్రజలు అనుదిన పంచాంగాలను పెంపొందించుకొనే నియమిత్తం, పార్టీని విశాలపు సత్వరమే తగు కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి.

"దేశంలో యువజనులకు లక్ష్యశుద్ధి కలిగించి దేశం అభివృద్ధికృషిలో వారు పాల్గొనేటట్టుగా చేయాలి. వారి ఆసాధారణ శక్తిని సరియైన మార్గంలోపెట్టి పక్రమంగా వినియోగించుకోవలసి ఉన్నది. ఈలక్ష్యాన్ని సాధించడానికి యువజనులకై ఉద్దేశించిన సమగ్రమైన కార్యక్రమం అవసరం.

"కర్షకులతో సన్నిహిత సంబంధాలుఅత్యంత ప్రధానం. ఇతోధిక వ్యవసాయోత్పత్తి, ప్రత్యేకించి ఆహారధాన్యాల ఉత్పత్తికి సంబంధించి వంతవరకు కర్షకులకు ఎంతో తోడ్పడవచ్చు. తాము పండించిన ఆహారధాన్యాలలో తమ అవసరాలకు పైబడిన నిల్వలను సమాజానికి అందుబాటులోకి కొనిరావడం జాతి శ్రేయస్సు దృష్ట్యా అవసరమని రైతులకు నచ్చజెప్పడం కాంగ్రెస్ కార్యకర్తలకు సులభసాధ్యమే కాగలదు. దేశఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికకార్మికులు ప్రధానపాత్ర వహించవలసి ఉన్నది. కార్మిక సంక్షేమమే కాక, జాతి అంతటి శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా కృషి చేయగల పరైక్య కార్మికసంఘ అత్యంత ప్రయోజనకరమైన పాత్రను నిర్వహించగలదు. భారత జాతీయ కార్మిక కాంగ్రెస్ ఈ లక్ష్యంతోనే కృషిచేస్తున్నది. కాంగ్రెస్ దానికి ఎల్లప్పుడూ తోడ్పడుతూనే వచ్చింది. దేశ ఆర్థికాభివృద్ధి ప్రస్తుతదశలో పారిశ్రామికరంగంలో శాంతి ఎంతగా అవశ్యమో కాంగ్రెస్ గుర్తించింది.

"అదేవిధంగా వ్యవసాయకూలీల సమస్యకు కూడా ప్రాధాన్యం ఉన్నది. దేశంలో అర్థికంగా దుస్థితిలో ఉన్నవర్గం ప్రజలలో అధికభాగం వ్యవసాయకూలీలు. మానవ సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధి అనే రెండుఅంశాల దృష్ట్యాకూడా వ్యవసాయకూలీలు అన్నివిధాలా కాంగ్రెస్‌సంస్థ సహాయ, సహకారాలకు అర్హులు. దేశ ఆర్థికవ్యవస్థను అభివృద్ధిపరచే కృషిలో వ్యవసాయ కూలీలను సంఘటిత పరచే లక్ష్యమును కాంగ్రెస్ వాదులు చేపట్టాలి.

ఇందూలాల్ యాగ్నిక్ నిరాహారదీక్ష విరమణ

అహమదాబాద్, జన 7: గత 13 రోజులుగా సాగిస్తున్న నిరాహారదీక్షను పార్లమెంటు సభ్యుడైన శ్రీ ఇందూలాల్ యాగ్నిక్ నిన్న అర్ధరాత్రి విరమించారు. ఆహార పరిస్థితి మెరుగుపరచడానికై ఆయన ఈ దీక్ష ప్రారంభించారు.

మైసూరులో కొత్త రైలు మార్గాలు

నిజలింగప్ప విజ్ఞప్తి

బెంగుళూరు, జనవరి 6: వాణిజ్యాభివృద్ధికి, ముఖ్యంగా ఇనుము, మాంగనీసు ఖనిజం ఎగుమతికి అనువుగా మైసూరు రాష్ట్రంలో చాలా క్రొత్త రైలుమార్గాల నిర్మాణాన్ని చేబట్టవలసిందిగా మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కేంద్ర రైల్వే మంత్రిని కోరారు.

కేంద్ర రైల్వేమంత్రికి వ్రాసిన లేఖలో హుబ్లీ—కార్వార్, కొట్టూర్—హరిహర్, షిమోగా — భద్రావతి—చిక్‌మంగళూరు రైలు మార్గాలను హాసన్—మంగళూరు, తలగుప్ప—కార్వార్, చామరాజనగర్—సత్యమంగళం మార్గాలతో కలుపుతూ నెంబరే నిర్మించవలసిందిగాను, హోస్పేట—హుబ్లీ— గోవా రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజిమార్గంగా మార్చవలసిందిగాను శ్రీ నిజలింగప్ప కోరారు.

4 వ ప్రణాళిక ముగిసేలోగా ఏటి నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు వీలుగా పై రైలు మార్గాలను మంజూరు చేయవలసిందిగా శ్రీ నిజలింగప్ప కేంద్ర రైల్వేలమంత్రిని కోరారు.

బర్మాలో భారతీయ నిర్బంధితులు

రంగూన్, జనవరి 6: బర్మాలో అక్రమచర్యలు జరిపిన ఆరోపణంపై నిర్బంధంలో వుంచబడిన మరో 13 మంది భారతీయ నిర్బంధితులు తాము విచారణకు నిలుబడమని, భారతదేశం వెళ్లిపోతామని తమ ఇష్టాను, అభిప్రాయాన్ని వ్యక్తం చేసివున్నట్లు తెలియవస్తున్నది.

ఇప్పుడు అని వారు వ్రాసికూడా ఇచ్చారట. అటువంటి "స్టేట్‌మెంట్"లపై భారత రాయబారి సమక్షంలో సంతకాలు చేశారట.

డిశంబరు 24 న 12 మంది ఇటువంటి భారతీయులను భారతదేశం పంపించేందుకు జీపునుమీద పడిపెట్టి వున్నట్లు కొన్ని వార్తలు వచ్చివున్నాయి.

థియేటరు ఆర్టులో డిప్లమా తరగతి

హైదరాబాద్, జనవరి 7: ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యాన జనవరి 20 నుండి నాట్య విద్యాలయం థియేటరు ఆర్టులో డిప్లమా తరగతిని నిర్వహిస్తారు. దరఖాస్తులు పంపుకొనుటకు జనవరి 15 ఆఖరు తేదీయని నాట్య విద్యాలయం గౌరవ డైరెక్టరు శ్రీ ఎ. ఆర్. కృష్ణ ప్రకటిస్తున్నారు.

జమ్మూ-కాశ్మీరు మాజీ ముఖ్యమంత్రి బక్షీగులాంమహమద్ న్యూఢిల్లీకి జనవరి 3 ఉదయం వచ్చినప్పుడు స్వాగత దృశ్యం.

కరాచీ కల్లోలాలలో మృతుల సంఖ్య 20-కి పెరుగుదల

దర్యాప్తునకు అయూబ్ ఆదేశం: కర్ఫ్యూ కొనసాగింపు

కరాచీ, జనవరి 7: కరాచీలోను, పరిసర ప్రాంతాలలోను చెలరేగిన కల్లోలాలలో గాయపడిన మరి ఇద్దరు ఆసుపత్రిలో మరణించడంతో మృతులసంఖ్య 20 కి పెరిగింది. క్షత గాత్రులసంఖ్య 150 కి పెరిగింది.

నిన్నటిరోజునమాత్రం ఒకరికి కత్తిపోట్లు, మరో మరో ఇతరుల్లో సంఘటనలు సంభవించలేదని అధికారవర్గాలవారు తెలియజేస్తున్నారు.

గత మూడురోజులు చెలరేగిన కల్లోలాలను పురస్కరించుకొని పోలీసులు అరెస్టు చేసిన వారిలో అధికాంశమైన ముస్లిమ్‌లీగ్ కరాచీ శాఖ సంయుక్త కార్యదర్శి సయ్యద్ అలీకాసర్ కూడా ఉన్నారు.

దౌర్జన్య సంఘటనలపై దర్యాప్తు జరపవలసిందనీ, బాధితుల సహాయార్థం చర్యలు చైకొనవలసిందని అధికారులను అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆదేశించారు.

కల్లోలిత ప్రాంతాలైన కియాకతాబాదే, నాజిమాబాద్, గోలిమార్ ప్రదేశాలలో కర్ఫ్యూను రెండుగంటలపాటు సడలించారు. ఈ ప్రాంతాలలో కర్ఫ్యూ రాత్రి 9 గంటలనుండిఉదయం 7 గంటలవరకు అమలులో ఉంటుంది.

భీతావహులైన వేలాది ప్రజలు గుప్పిటలో ప్రాణాలు పెట్టుకొనే మొన్నరాత్రి గడిపివట్టు తెలుస్తున్నది. చెక్కుచెదరుబాలవారు నగరంలోని సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

కల్లోలిత ప్రాంతాలలో నివసించే ప్రజలలో భారతదేశంనుండి వచ్చిన శరణార్థులే ఎక్కువమంది ఉన్నారు. వారిలో అధికభాగం ఇటీవల అధ్యక్ష ఎన్నికలలో ప్రతిపక్షాల సంఘటన అభ్యర్థి అయిన విపి ఫాతిమాజిన్నాకే బలపరిచినట్టు తెలుస్తున్నది.

భయానక దృశ్యాలు

కల్లోలిత ప్రాంతాలను సందర్శించిన ప్రతిపక్షాల నాయకులిద్దరు ఆ భయానక దృశ్యాలను సమగ్రంగా వర్ణిస్తూ వారుచేసిన ప్రకటనలో యిలా పేర్కొన్నారు: ఆసంఖ్యాకమైన గృహాలు, గుడిసెలు దగ్ధమైనాయి. నివాస గృహాలను, దుకాణాలను దోచుకొన్నారు. తలుపులు, కిటికీలు, గృహోపకరణాలు ధ్వంసమైనాయి. గోడలమీద, వస్త్రాలమీద నెత్తురు చిందిన సురకలున్నాయి. మృతులు, క్షతగాత్రుల సంఖ్య అధికమౌతున్నది.

"మన ఫాతిమా జిన్నాకు వోటుచేయడమన్న పుస్కరించుకొని శాంతియుతులైన అమాయక ప్రజలపై గుండా ముఠాలు అత్యాచారాలకు పూనుకొని ప్రాణహానీ, ఆస్తి నష్టం కలిగించారు. ప్రతిచోట సాయుధముఠాలవారున్నూ, ట్రక్కులలో వచ్చి ప్రజలపై విరుచుకుపడగా, నిరోధించడానికి పోలీసులుచేసిందేమీలేదు. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పుత్రుడైన గౌహర్ అయూబ్ ఈ దౌర్జన్యచర్యలకు వ్యయంగా నాయకత్వం వహించినట్టు పదేపదే వినవస్తున్నది. శాంతిభద్రతలను వెంకొల్పడం, ఈకల్లోలాలపై హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించడం ప్రభుత్వకర్తవ్యం" అని వారు విజ్ఞప్తి చేసారు.

కల్లోలిత ప్రాంతాలను స్వయంగా సందర్శించిన విపిఫాతిమా జిన్నాకూడా కల్లోలాలపై న్యాయవిచారణ జరిపించ వలసిందిగా కోరారు.

సిబ్బందిలో పలువురు కల్లోలాల ఫలితంగా పనికి హాజరుకానందున కరాచీలోని పెక్కు పత్రికలు నిన్నటి సంచికలలో పేజీలసంఖ్యను పూర్తిగా తగ్గించాయి.

కల్లోలాల బాధితుల సహాయార్థం ఉదారంగా విరాళా లివ్వవలసిందిగ ప్రజలకు ప్రతిపక్ష నాయకులలో ఒకరైన జనరల్ అజామ్ ఖాన్ విజ్ఞప్తి చేసారు.

పాకిస్తాను అధ్యక్షుడుగా తిరిగి అయూబ్ ఖాన్ ఎన్నికైన సందర్భంగా అధికార పక్షం వారు జరిపిన "విజయోత్సవాలు" ఊరేగింపులే కొట్లాటలకు కారణమని ప్రభుత్వానికి ఎప్పుడూ అనుకూలంగానే ఉంటూవచ్చిన "కరాచీ మార్నింగ్ న్యూస్" నిన్న వ్యాఖ్యానించింది. కర్ఫ్యూను పైచికదాలా తీసివేసి కొంతకాలంపాటు కొనసాగించడం అవసరమని ఆ పత్రిక సూచించింది.

అర్థిక విధాన సూత్రాలు

ప్రజాభిప్రాయం పరిశీలించగలమని టి. టి. కె. వెల్లడి

దుర్గాపూర్, జనవరి 7: నేటి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానంతరం ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం చతుర్థ ప్రణాళికకు తుదిరూపు మిచ్చేలోగా అర్థిక విధాన తీర్మాన సూత్రాలపై ప్రజాభిప్రాయాన్ని పరిశీలించగలదన్నారు.

ప్రజా స్వామ్యం, సామ్యవాదం స్థాపనపై భువనేశ్వర్ కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానం అమలుగురించి కార్యనిర్వాహక వర్గాలలో అభిప్రాయ భేదాలు వస్తినవా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ తనకు సంబంధించినంతవరకు శాయశక్తులా తీర్మానాన్ని అమలు పరచివస్తానన్నారు. వారసత్వపుపన్ను తేజడిన మార్పులను ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

అతివాద కమ్యూనిస్టుల అరెస్టుకు నిరసన

కార్మికసంఘాల సభలో తీర్మానం

హైదరాబాద్, జనవరి 6: నగర కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన నిన్న సాయంత్రము ప్రతాప్‌గిర్జీ కాలీలో జరిగిన కార్మిక సభలో దేశరక్షణ నిబంధనలక్రింద అతివాద కమ్యూనిస్టుల అరెస్టు, ప్రజాస్వామ్య వ్యతిరేకచర్య అంటూ ఒకతీర్మానము చేశారు.

శీయుతులు నీలం రాజశేఖరరెడ్డి, పై. విశ్వనాథరావు సత్యనారాయణరెడ్డి ఉపన్యసించారు. తక్షణం విడుదల చేయాలని లేదా వారిని న్యాయస్థానముందు పుంచాలని కోరారు.

సభకు అధ్యక్షతవహించిన మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పట్టాభి యుద్ధివ్ దేశరక్షణ నిబంధనలను ఉపసంహరించాలని అన్నారు.

ప్రారంభములో వార్మినార్ పొరస్తానుండి కార్మికసంఘాల ఊరేగింపు జరిగింది.

కాంగ్రెస్ నగర్‌లో ఇంకోజేబు దొంగతనం

దుర్గాపూర్, జనవరి 7: నేటి ఉదయం కాంగ్రెస్ నగర్‌లో ఇంకో జేబుదొంగతనం జరిగింది. ఒక జర్నలిస్టు జేబులోని 200 రూపాయలు, ముఖ్యమైన కాగితాలు వున్న పర్సు కొట్టివేయబడింది.

ఈ దొంగతనం పరిగ్గా ఏ. ఐ. సి. సి. కార్యాలయముందు జరిగింది.

విశాఖనుండి భీముని పట్నందాకా బీచ్ రోడ్డు

(స్వకీయ విలేఖరి) విశాఖపట్నం, జనవరి 7:

విశాఖపట్నంనుండి భీమునిపట్నంవరకు సముద్రతీరంవెంబడి రోడ్డు నిర్మాణానికి సహాయపడుతామని కేంద్ర రవాణా మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ చెప్పారు.

భీమునిపట్నం దేవు ప్రాముఖ్యతను పేర్కొంటూ, దానిని సముద్రము కోసివేస్తున్నదనీ, సముద్రపు కోతను అరికట్టి దేవుని అభివృద్ధి పరిచేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వాన్ని అర్థిస్తే పోయము లభ్యమవుతుందని శ్రీ రాజ్‌బహదూర్ అన్నారు.

శ్రీ రాజ్‌బహదూర్ కేంద్రరవాణా, టూరిజమ్ శాఖలమంత్రి.

ఇక్కడ విలాసయాత్ర వసతులను అభివృద్ధి పరచేందుకు గల పదుపాయాలను శ్రీ రాజ్‌బహదూర్ పరిశీలించారు. భీమునిపట్నంలోను, విశాఖపట్నంలోను టూరిస్టు బంగళాలు నిర్మించేందుకు విశాఖపట్నము, పలమరి ప్రాంతాలు చాలా తగివున్నవని అయన అన్నారు.

దేశంలో తెండురకాల పనులయాత్రలను అభివృద్ధి పరచాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నదన్నారు. విలాస యాత్రాభివృద్ధి విషయంలో కలెక్టరు శ్రీ అబిద్‌హుస్సేన్ మంచి ఉత్సాహంతో వ్యవహరిస్తున్నారని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

విశాఖపట్నంలో రు 5 కోట్ల ఖర్చుతో కొనసాగుతున్న అభివృద్ధిపనులను శ్రీ రాజ్‌బహదూర్ తనిఖీచేశారు.

దేశంలో రు 1000కోట్ల గుప్తధనం చెలామణి

అవినీతికి ధరల పెరుగుదలకు కారణం

న్యూఢిల్లీ, జనవరి 7: దేశంలో లెక్కకురాని గుప్తధనం విపరీతంగా వున్నందున ధరలు పెరగడం, ఇతర అవినీతి పద్ధతులువంటి దుర్లక్షణాలు కనిపిస్తున్నాయని సంయుక్త సదాచారసమితి పరిశీలకవర్గం ఒక పత్రంలో తెలిపింది.

(పభుత్వ అర్థికవేత్తలు, బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు, ఆదాయపుపన్ను నిపుణులతో సంప్రతింపులు జరిపిన ఈ పత్రాన్ని తయారు చేశారు. ఈ గుప్తధనంవల్లనే ఉత్పత్తి దోహదమిస్తాయని నిల్వలు, సరుకు దాచివేత లాభాలను ఈ దొంగలెక్కకు రప్పించడం, పరిణామంగా జీతాలపై ఆధారపడేవారికి నష్టంకలగడం సంభవిస్తున్నదని ఈ పత్రంలో వివరించారు.

దేశంలో ప్రస్తుతం సుమారు నేమిలోట్ల రూపాయలవరకు ఈ గుప్తధనం చెలామణిలో వున్నట్లు అంచనావేశారు.

పన్ను ఎగవేతద్వారా ఈ దొంగడబ్బు పెరుగుతోందని బంగారం, ఆభరణాలు, నిలువయిన రాళ్లు రూపంలో ఇది మూలుగుతూ (ప్రయోజనంలేకుండా పోతోందని సూచించారు.

హైదరాబాద్‌కు మద్రాస్ శాసనసభాపతి రాక

హైదరాబాద్, జనవరి 7: మద్రాస్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాణిక్యవేలు నాయకర్, సభాపతి శ్రీ చల్ల పాండ్యన్, ఉప సభాపతి శ్రీ పార్థసారథిగారలు బొంబాయిలో జరుగనున్న అఖిలభారత శాసనసభ, శాసన మండలి అధ్యక్ష ఉపాధ్యక్షుల సభకు వెడుతూ మద్రాస్‌నుండివచ్చి శాసనసభపత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గార్లను కలుసుకున్నారు.

శాసనమండలి అధ్యక్షులు, సభాపతి వీరి గౌరవార్థము జాల్లిహాల్లో నేటి మధ్యాహ్నం విందుచేశారు. ఉభయ శాసనసభలను, సెలవ్ జంగ్ మ్యూజియం, చార్మినార్ మున్న గు ప్రాంతాలను వీరు దర్శించారు. సాయంత్రం ఔరంగాబాద్ వీరంతా వెళ్లారు.

యన్. సి. సి. సైనిక విభాగం వార్షికశిబిరం

హైదరాబాద్, జనవరి 6: సైనిక విభాగము సీనియర్ డివిజన్ బాలుర 1964—65 వార్షిక శిబిరం డిసెంబరు 21 నుండి జనవరి 2 వరకు నిజామాబాద్‌లో జరిగింది. ఈ సందర్భమున ఏర్పాటు అయిన తల్లిదండ్రుల సభలో ఇల్లాంటి శిబిరాలు నిర్వహించడము చాలా ఉపయోగకరమని కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ చెప్పారు. (ప్రజలలో జాతీయ దృక్పథము అలవర్చుటకు ఈ శిబిరాలు తోడ్పడగలవని చెప్పి శిబిర ఉద్యోగులను అయన అభినందించారు.

శిబిరాధిపతి మేజరు యం. డి. మరిముల్లా పశువైద్య కళాశాల, (ప్రభుత్వ పాలిటెక్నిక్ (నిజామాబాద్) గిరిజన (ప్రభుత్వ కళాశాలలనుండి 478 విద్యార్థులు శిబిరములో పాల్గొన్నట్లు తెలియజేశారు.

శిబిరం డిప్యూటీ కమాండెంటు శ్రీ రాజేశ్వర్ వందన సమర్పణచేశారు.

(ప్రారంభములో శ్రీ జయకర్ పి. జాన్సన్, వందనము, స్వీకరించారు. 'వాడి రత్నాల' (ప్రదర్శనము జరిగింది. కలెక్టరు బహుమతులు పంచిపెట్టారు.

జిల్లాకేంద్రాల్లో నాటకశాలలు

కళాపోషణకు డా॥ చెన్నారెడ్డి సూచన

నెల్లూరు, జనవరి 7: నెల్లూరు పిఠిఠి జర్నలిస్టుల నాటకకళాపరిషత్‌ను ఆంధ్రప్రదేశ్ అర్థశాఖమంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి (ప్రారంభించారు.

ఈ సందర్భమున మాట్లాడుతూ కళలను పోషించుటకు (ప్రతిజిల్లాకేంద్రంలోను నాటకశాలలు కట్టుటకు (ప్రయత్నము చేస్తామని డాక్టరు చెన్నారెడ్డి చెప్పారు.

సభకు శ్రీ ఆర్. యల్. రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సవంబేగ్ స్వాగతముచెప్పారు. శ్రీమతి లేబాలదమయంతి మాట్లాడుతూ కళలను పోషించడానికి ఒక కేంద్రాన్ని స్థాపించాలన్నారు. అందరికీ శీలము (ప్రధానమని చెప్పారు.

రష్యాకొత్తనాయకులపై అల్బేనియా విమర్శ

బెల్గ్రేడ్, జనవరి 7: సోవియట్ నూతన నాయకులు కూడా క్రుశ్చేవ్‌వంటి రివిజనిస్టులే నని, వారికి వ్యతిరేకంగా రష్యాలోనే ఉద్యమం (ప్రజలుతున్నదని అల్బేనియా కమ్యూనిస్టు పార్టీ పత్రిక విన్న వ్యాఖ్యానించింది.

టైనిన్ అభిప్రాయంలో తరుచుగా (ప్రతిధ్వనిస్తుంటే అల్బేనియాపార్టీ పత్రికలో (ప్రచురితమైన వ్యాసం, సోవియట్ నూతన నాయకత్వాన్ని విమర్శిస్తూ క్రుశ్చేవ్‌కు భిన్నంగా వ్యవహరిస్తున్నట్టుగా వారు నటిస్తున్నా, నిజానికి వారు క్రుశ్చేవ్ విధానాలనే కొనసాగిస్తున్నారని పేర్కొన్నది.

సోవియట్ నూతననాయకులను అల్బేనియా విమర్శించడానికిది (ప థమం కాకపోయినా, ఇంతతీవ్రంగా నిందించడానికి మాత్రం ఇదే (ప్రథమం.

కాంగ్రెసు శాసన సభ్యునికి కఠినశిక్ష

సురేంద్రనగర్, జనవరి 6: నమ్మకద్రోహానేరానికి గుజరాత్ విధానసభా కాంగ్రెసు సభ్యుడు మగన్‌లాల్ శుక్లాకు ఏడాది కఠిన శిక్ష, రు 1000 జుల్మానా అది చెల్లించని పక్షంలో మరో 6 నెలలు శిక్ష, విధిస్తూ సెషన్సుజడ్జి శ్రీ ఎం. సి. త్రివేది విన్న తీర్పునిచ్చారు. ముగ్గురిని విడుదలచేశారు.

వాడ—వగ్రేలు అనే ఒక వెనుకబడిన తరగతివారి పునరావాసం నిమిత్తం జండ్ వ్యవసాయ సహకార సంఘం వారు ఈయనకు అందజేసిన రు 19200 అందుకె వినియోగించవలదని ఈయనపై సురేంద్రనగర్ సహకార ఆసిస్టెంటు డిప్యూటీ రిజిస్ట్రారు చేసిన ఆరోపణలను కోర్టువారు విచారించి ఈ శిక్ష విధించారు.

విషమసమస్యలను ధైర్య విశ్వాసాలతో ఎదుర్కోవాలి

69-వ కాంగ్రెస్ మహాసభ (ప్రత్యేక సంచికకు కామరాజ్, లాల్‌బహదూర్‌ల సందేశాలు

దుర్గాపూర్, జనవరి 6: దేశం అనేక విషమ సమస్యలను ఎదుర్కొంటూన్న సమయంలో దుర్గాపూర్ కాంగ్రెస్ జరుగుతున్నదనీ, ఈ సమస్యలను ధైర్యవిశ్వాసాలతో ఎదుర్కొనవలసివున్నవనీ కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ అన్నారు.

కాంగ్రెస్ 69 వ మహాసభ సందర్భంలో (ప్రచురించబడిన (ప్రత్యేక సంచికకు పంపిన సందేశంలో శ్రీ కామరాజ్ ఇంకా ఇట్లా అన్నారు: కొన్ని (ప్రాథమిక నైతిక విలువలతో అచంచలమైన విశ్వాసం కలిగివుండటం చాలా అవసరం. కాలాని నిల్చినప్పుడు ఎట్టి తుఫానుకైనా తట్టుకోగలం. అంతరంగికంగా ఆహార సమస్య, అంతర్జాతీయంగా చైనా అణుబాంబు సమస్య మొదలైన పెద్ద చిన్న సమస్యలెన్నో దుర్గాపూర్‌లో చర్చకు రానున్నాయి. ఈ సమస్యలన్నింటిని ధైర్యవిశ్వాసాలతో ఎదుర్కోవాలి.

(ప్రధాని సందేశం

(ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ సంచికకు పంపిన సందేశంలో ఇట్లా అన్నారు: స్వాతంత్ర్యం వచ్చినతర్వాత దేశం సాధించిన దానికి దుర్గాపూర్ ఒక నిదర్శనం. దేశ ఆర్థికవ్యవస్థ స్థిమితపడి అభ్యుదయదాయకం కావాలంటే పారిశ్రామిక వ్యవసాయకరంగాలలో అభివృద్ధి అవసరం. అన్నిటికీ (ప్రధాన లక్ష్యం సామాన్య(ప్రజల జీవన(ప్రమాణం పెంపొంది, వారి భవిష్యత్తు (ప్రకాశవంతంగా వుండటం. మనం లక్ష్యంగా నిర్దేశించుకొన్న సామ్యవాద సమాజవ్యవస్థను సాధించేందుకు నూతనోత్సాహంతో కృషిచేయాలి.

కాంగ్రెస్ ఈనాటికీ ఒక గొప్ప రాజకీయ వ్యవస్థ. దాని కార్యక్రమ విధానాలు సాధనపై నవి. దేశప్రజలందరికీ అమోదయోగ్యమైనవి. తాత్కాలికంగా (ప్రజాభిమానాన్ని కోల్పోవటానికైనా సిద్ధపడి, వాటికి కట్టుబడి ఉండవలసిన బాధ్యత కాంగ్రెసు వారులమైన మనపైన వుంది.

ఈ సందేశంలో శ్రీయుతులు కామరాజ్, మొరార్జీదేశాయ్, యు.ఎన్. ఢేబర్, అశోక్ మెహతా (ప్రభృతులు దేశ ఆర్థిక సామాజిక సమస్యలపై వ్రాసిన వ్యాసాలు వున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ, బి. పి. రాయ్‌లపైన కూడా వ్యాసాలు ఇందులో వున్నాయి.

"గోషన్" నౌకకు ప్రమాదం తప్పిన ఉదంతం

పంబన్, జనవరి 6: ధనుష్కోడి—అలైమన్నారు మధ్య తిరిగే ఎన్. ఎన్. గోషన్ అలి 100 టన్నుల బోటు, దాని అధికారులు, నావికులు కలసి 80 మంది, అంతా అదృష్టవశాత్తు గతనెల తుఫాను (ప్రభావ సమయంలో తప్పించుకుని క్షేమంగా బయటపడ గలిగిన ఉదంతం ఇప్పుడు తెలిసి ది. ఇది భారతరైల్వేలకు చెందినబోటు.

భాత్‌నుంచి తీసుకువచ్చిన (ప్రయాణికులను అలైమన్నారువద్ద దిగవిడిచింది. వారికులు కొన్ని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇంటలో సముద్ర కెరటాలు ఉవ్వెత్తున లేచాయి. పెనుగాలి వీచడం (ప్రారంభమైనది. నౌక పట్టుతప్పి సముద్రంలో అటూ ఇటూ తిరుగసాగింది. చాలదూరం అలాగే పూగిపోలాడుతూ నావికులను ఖంగారు పెట్టింది. ఇంతలో (ప్రళయంవలె ఒక పెద్ద కెరటం అ నౌకను తరుగుకుంటూ తీరానికి (తోసుకు వచ్చింది. (బతుకు జీవుడా! అని వారంతా దిగి నరుగెత్తారు. ఆనౌక ఇప్పుడు అలైమన్నారు వద్దనే వున్నది.

రవాణానౌక ఇంజనీర్ ఆత్మహత్య

బొంబాయి, జనవరి 7: బంగాళాఖాతంలో పయనిస్తున్న "మరాఠా ఎక్స్‌ప్లోరర్" అనే నౌకఇంజనీర్ శ్రీ యస్. మొదలియార్ తమ కేబిన్‌లో మరణించారని నౌక యాజమాన్యం కార్యాలయానికి వార్త అందింది. శ్రీ మొదలియార్‌దేహం అయన కేబిన్‌లో ఉరివాడు వేలాడుకుంటూ కనబడిన్నది. ఈ నౌక కలకత్తా నుండి గుజరాత్‌లోని ఓఖా రేవుకు వెళ్లుతోంది.

నౌకాదళాస్థావరంగా గోవా అభివృద్ధికి చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 7: గోవాను నౌకాదళ స్థావరంగా అభివృద్ధి చేయడానికై పెక్కు చర్యలను గైకొనడం జరిగిందని తెలుస్తున్నది.

చివ్వరలో నౌకల నిర్మాణానికి తగినట్టు మార్మాగోవాలోని నౌకనిర్మాణ కేంద్రాన్ని విస్తృతం చేసేమిత్తం స్థలాన్ని సేకరించారు. నౌకదళ సిబ్బందికి అవసరాలంతగానే అక్కడ శిక్షణ నౌకనిర్మాణం పూర్తి కాగలదని తెలుస్తున్నది.

"ఆర్థిక విధానం" నేతలకు ఇనాం

న్యూఢిల్లీ, జనవరి 7: ఇటీవల ఆర్థిక విధానం పేరిట ప్రచురించిన పుస్తకానికి రచయితలుగా వ్యవహరించిన ఆర్థికవేత్తలు ఇద్దరికి ఇనాం ఇవ్వడానికి నిర్ణయించారు. ఆ పుస్తకం ఆర్థిక విధానాలకు సంబంధించిన అంశాలపై ఆర్థికవేత్తలు, పరిశ్రమల నాయకులు, ఇతర నిపుణులు వ్రాసిన వ్యాసాలతో కూడి వున్నది. ఆ పుస్తకం ఆర్థిక విధానాలకు సంబంధించిన అంశాలపై ఆర్థికవేత్తలు, పరిశ్రమల నాయకులు, ఇతర నిపుణులు వ్రాసిన వ్యాసాలతో కూడి వున్నది. ఆ పుస్తకం ఆర్థిక విధానాలకు సంబంధించిన అంశాలపై ఆర్థికవేత్తలు, పరిశ్రమల నాయకులు, ఇతర నిపుణులు వ్రాసిన వ్యాసాలతో కూడి వున్న



మలేసియాకు ఇండోనేషియా ప్రమాదం హెచ్చుతున్నందున జాగ్రత్తకోసం తూర్పు ఆసియాకు తరలించబడడానికి ఆల్డర్‌షాట్ (ఇంగ్లండ్) వద్ద సిద్ధంగా వుంచబడిన రెండవ గాలిగుమ్మటపుదళం సభ్యులు 3 అం. సైఫ్ఘుళులను తనిఖీ చేస్తున్నప్పటి చిత్రం. —యు. పి. ఐ.]

చలన చిత్రోత్సవం: ఇందిర సంతృప్తి

20 కథా చిత్రాలు : 29 డాక్యుమెంటరీలు

న్యూఢిల్లీ, జనవరి 8: భారతదేశంలో మొదటిసారిగా పోటీ స్థాయిలో జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో 49 చిత్రాలు ప్రవేశపెట్టబడుతున్నందుకు, రేడియో సమాచారశాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి వేడుతను సంతృప్తిని తెలుపుతున్నారు.

విలేఖరులతో మాట్లాడుతూ శ్రీమతి ఇందిర ఇందులో 20 కథాచిత్రాలు వుండగా వని 29 డాక్యుమెంటరీలు వంటివని తెలిపారు. క్వాన్స్ ఉత్సవంలో 37 చిత్రాలు మాత్రమే వచ్చాయి.

భారత్, ఐక్యరాజ్యసమితి, సహా 70 దేశాలకు ఆహ్వానాలు పంపబడినవి. పోటీస్థాయిలో 80 దేశాలు పాల్గొంటున్నాయి. వీటిలో భారత్‌కూడావున్నది. ఐక్యరాజ్యసమితి, న్యూజిలాండ్, మరికొన్ని దేశాలు పోటీలేని విభాగంలో పాల్గొంటున్నాయి. ఈ రెండూగాక భారతీయ విభాగం అంటూ మరొకటున్నది. పోటీలేని మామూలు ప్రదర్శనకు 29 కథా చిత్రాలు, 11 చిన్నవి వచ్చాయి. భారతీయ విభాగంలో 14 కథా చిత్రాలు, 17 చిన్నవి ప్రదర్శింపబడుతాయి. మామూలు సెన్సార్ షిప్ నిబంధనలమంచి ఈ చిత్రాలన్నిటిని మినహాయించారు. అయితే శ్రీ జి. డి. కోశాల్ అధ్యక్షతవహించు సంఘం ప్రదర్శనలో పాల్గొనడానికి చిత్రాలను ఎన్నికచేసింది. 6 కథా చిత్రాలు 5 డాక్యుమెంటరీలు అసలు ఈ ఉత్సవానికే పనికిరాదని కమిటీ నిర్ణయించింది.

విలేఖరుల ప్రశ్నకు జవాబిస్తూ శ్రీమతి ఇందిర సెన్సార్ నిబంధనలమంచి మినహాయింపు ఉద్యమం క్రొత్తదిగాదని, అసలు ఆ నిబంధనలు కఠినంగా వున్నవని విమర్శలు మన్నవని తెలిపారు. చలన చిత్రోత్సవం డైరెక్టర్ శ్రీ పి. పి. భగత్ ఇట్టి ఉత్సవాలలో సెన్సారింగ్ జరుగదని చెప్పారు. పైగా పోటీలో పాల్గొనే చిత్రాల భాగాలను నిర్మాత అనుమతి లేనిదే కత్తిరించ వీలులేదన్నారు. పోటీలను నిర్వహించే దేశాలు విదేశీచిత్రాలను స్వేచ్ఛగా రావివ్వాలని పారిస్‌లోని అంతర్జాతీయ చిత్ర నిర్మాతలసమాఖ్య కోరిందని అయితే వెనుకబడినదేశాల ఆర్థికస్థితి దృష్ట్యా వీటి దిగుమతిని పరిమితం చేయాలన్న భారత్ వైఖరిని సానుభూతితో అర్థం చేసుకున్నదని శ్రీ భగత్ తెలిపారు. మరికొన్ని చిత్రాల దిగుమతికి భారత్‌కూడా ఆమోదం తెలిపిందన్నారు.

కథాచిత్రాల గురించిన నిర్ణయానికి 9 మందితోను, డాక్యుమెంటరీల గురించిన నిర్ణయానికి 5 గురితోను, రెండుసంఘాలు ఏర్పాటయినవి. మొదటిదానికి శ్రీ సత్యజిత్ రాయ్ రెండవదానికి శ్రీ జె. ఎస్. భోగేరి అధ్యక్షులు.

రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ 8 వ తేదీన ఇక్కడ ఉత్సవాలకు ప్రారంభోత్సవం గావిస్తారు. 21 తేదీన ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్ హుసేన్ ఉత్సవాలలో పాల్గొనే చిత్రాలకు అవార్డులు ప్రసాదిస్తారు. జనవరి 9 నుంచి 13 వరకు సినిమాసమాజం అనే అంశంపై గోష్ఠి నిర్వహించ బడుతుంది. 22 నుంచి 28 వరకు మద్రాసు, కలకత్తాలలోను 29 నుంచి ఫిబ్రవరి 4 వరకు బొంబాయిలోను ఈ ఉత్సవాలు జరుగుతాయి.

భారత్‌పంపిన అభ్యర్థనకి పాకిస్తాన్ జవాబివ్వలేదు.

పొగాకు ఎగుమతుల అభివృద్ధికి చర్యలు

దిగుమతి చేసుకునే దేశాల్లో వీజన్సీల ఏర్పాటు సూచన

న్యూఢిల్లీ, జనవరి [illegible]: భారతదేశంనుండి పొగాకు దిగుమతిచేసుకొని దేశాలలో బ్రాంచీలు అమ్మకానికై ఏజన్సీలను నెలకొల్పాలని పొగాకు పరిశ్రమ వ్యవహారాల మండలి సిఫార్సు చేసింది.

దిగుమతిచేసుకొని దేశాలు అధికపుంజుకునే కాలం పొగాకును పండించే రైతులు మిత్రం కొత్తరకం విత్తనాలను రూపొందించాలని కూడా ఆ సభ మాచించింది.

ఫ్రాన్సులో బంగారం విదేశీద్రవ్యం నిల్వలు

పారిస్, జనవరి 7: ఫ్రాన్స్ రాజధాని బంగారం, విదేశీద్రవ్యం నిల్వలు డిసెంబరు నెలలో 523 మిలియన్ ఫ్రాంకులు పెరిగాయి.

సోమశిల ప్రాజెక్టు కోసం ఆందోళన

సఫలం కావచ్చని రెవిన్యూమంత్రి ఎన్. రామచంద్రారెడ్డి

గూడూరు, జనవరి 7: 'సోమశిల ప్రాజెక్టుకోసం నెల్లూరుజిల్లా ప్రజల ఆందోళనను గమనించాను. ఆందోళన సఫలం కావచ్చు. పంబలేరుప్రాజెక్టు విషయం త్వరలో ఫలోన్ముఖం కావచ్చు.' అని రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి చెప్పారు.

గత సోమవారం ఇక్కడ శ్రీ ఆవంసంజీవ రెడ్డి అధ్యక్షతన జరిగిన గూడూరు డివిజన్ పంచాయతీ అధ్యక్షుల, కార్యకర్తల సమావేశంలో సమర్పించబడిన సన్మాన వినతిపత్రాలకు సమాధానంగా రెవెన్యూమంత్రి యింకా ఇలా అన్నారు: "మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి సోమశిల ప్రాజెక్టు సమన్వయతో అమర్చి శలు సతమత మవుతున్నారు.

నెల్లూరుజిల్లాలో నా పర్యటన ప్రత్యేక ప్రాముఖ్యంతో జరుగుతున్నది. రైతు ప్రతినిధులు, పంచాయతీ అధ్యక్షులు, తదితర ప్రముఖులు సమర్పించిన విజ్ఞాపన పత్రాలలోని విషయాలనుగూర్చి సావధానంగా ఆలోచించగలను. వాటిలో కొన్ని సమస్యలు అతి జటిలమైనవి. కేంద్ర ఆదేశాలకు వాటికింకెవుంది. అలాంటిదే పారెస్టు సమస్య. మూడవ భాగం భూమి ఆడవులుగా వుంటేనే వర్షాభావం సమస్య తీరుతుందని కేంద్రం నిపుణుల నిర్ణయం. ఇప్పుడిన్ని ఆడవులను చేర్చితేకూడా వాటివిస్తీర్ణము మొత్తం భూమిలో 21%కు మించడంలేదు. అయితే రైతులు యిబ్బందులను ప్రజాప్రభుత్వం గమనించాలి, ఆక్రమణలు అతిగా సాగుతున్నవి. చట్టాలను ప్రజలు ఉల్లంఘించరాదు. బినామీ పట్టాల విషయం యోచించవలసిందే. పెనాల్టీల విషయమై అధికారులకు ఆదేశాలివ్వబడినవి. జూన్‌వరకు వాయిదా నడుపాయాలు కోరడము సబబే. జయకట్టుల పునర్వినియోగానికు గూడా ఉత్తర్వులు అందజేయబడినవి. పేదలకు బంజర్లు పంపిణీవిషయం కలెక్టర్లు చూసుకుంటారు."

మంత్రిగారికి శ్రీ కుమారస్వామిరెడ్డి స్వాగతపత్రం చదివి సమర్పించారు.

కోట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి, వెంకటగిరి సమితి అధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణయాచేంద్రులు, శాసనసభ్యుడు శ్రీ పి. వేంకటస్వామిరెడ్డి, సూళ్ళూరుపేట సమితి అధ్యక్షుడు శ్రీ పి. పిద్దయ్యనాయుడుగార్లు ఉపన్యసించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు 4 శాఖాశాలలు రానున్నవనియు, ఒక శాఖాశాలను గూడూరులో ఏర్పాటు చేయునట్లు ప్రయత్నము చేయాలని అన్నారు.

గూడూరు సమితి అధ్యక్షుడు వందన సమర్పణ చేశారు.

శాసన సభ్యులు, పరిషత్ సభ్యులు సమితి అధ్యక్షులు ఇంకా ఇతర పురప్రముఖులు స్వాగతము చెప్పారు. శ్రీ ఆనెం సంజీవరెడ్డి, శ్రీ యన్. పి. చంద్రశేఖరరెడ్డి, జిల్లా పరిషత్ కార్యదర్శి, జిల్లా కలెక్టరు ఇతర ఉద్యోగులు పర్యటనలోమంత్రివెంట వున్నారు.

అనేకమంది మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. ప్రసుత్తము ఇచ్చిన అప్పులపై పెనాల్టీని రద్దుచేస్తూ ఇచ్చిన వుత్తర్వు గడువును పొడిగించాలని ఒక విజ్ఞప్తిలో కోరారు. మంత్రి గౌరవార్థము మధ్యాహ్నం విందు జరిగింది.

రాజధాని వార్తలు

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు

సంజీవయ్య అభిభాషణ

హైదరాబాద్, జనవరి 4: ఆహారధాన్యాలను ఉత్పత్తిచేసే రైతుకు గిట్టుబాటు అయే ధరలను ముట్టజెప్పటం సమంజసమైనట్లే, ఆ రైతు గట్టుమీద కూర్చున్నా గుట్టమీద కూర్చున్నా బురదలోదిగి పంట వండించే వ్యవసాయకూలికి కనీసవేతనం ముట్టజెప్పటంకూడా సమంజసమనీ, అది జరిగే టట్టుచూపే ధర్మము మన అందరిపైనా వున్నదనీ కేంద్ర కార్మికమంత్రి దామోదరం సంజీవయ్య అన్నారు.

కార్మికులు తమ హక్కులకు పట్టుబట్టి నట్లే తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆయుర్వేద యునాని అస్పత్రి కార్మికుల వయోజన విద్యాశిక్షణ పట్టాలను శ్రీ సంజీవయ్య పంపిణీచేశారు. ఆ సభకు రాష్ట్ర కార్మికమంత్రి బి. వి. గురుమూర్తి అధ్యక్షతవహించారు. శ్రీ జి. వెంకటస్వామి స్వాగతం చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఇంకా ఇట్లా అన్నారు: ఆస్పత్రులలో పనిచేసేవారిని రోగులు దేవుళ్ళుగా భావిస్తారు. అటువంటప్పుడు మీరు రోగులను దయాదాక్షిణ్యాలతో చూసి సేవ చేయాలి. ఆంధ్రలో కార్మికశాఖ విద్యాకేంద్రాలు చక్కగా పనిచేస్తున్నాయి. అందుకు సంబంధించిన వారిందరినీ అభినందిస్తున్నాను.

శ్రీ ఎం. ఎం. హాషీమ్ అభినందనలు తెలిపారు.

నల్గొండజిల్లా పరిషత్ రద్దుకు యత్నాలు

కమ్యూనిస్టు శాసనసభ్యుల ప్రకటన

హైదరాబాద్, జనవరి 6: నల్గొండ జిల్లా పరిషత్ ఒక్కటీ అవసరంద లేదని చెప్పి దానిని రద్దు చేయించడానికి నల్గొండ జిల్లా కాంగ్రెసు నాయకులు యత్నాలు చేస్తున్నట్లు ప్రముఖ కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీయుతులు రావి నారాయణరెడ్డి యం. పి. అరుట్ల రామచంద్రారెడ్డి యం. యల్. ఏ, బి. ధర్మభిక్షం యం. యల్. ఏ, శ్రీనులి అరుట్ల కమలాదేవి యం. యల్. ఏ. లు ఆరోపించారు.

ఏ పరిస్థితులలో 1964 డిసెంబరు 31 న బడ్జటు విరాకరించబడిందీ ఒక సమస్త ప్రకటన ద్వారా వివరిస్తూ ఆ రోజున అతివాద కమ్యూనిస్టుపార్టీకి చెందిన 20 మంది నాయకులను అరెస్టుచేసినట్లు తెలియజేశారు.

అరెస్టు అయిన వారిలో పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. లక్ష్మీదాస్, శాసనసభ్యుడు శ్రీ కె. శ్రీనివాసరెడ్డి నగరం పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ భగవాన్‌రెడ్డి వున్నారు. జిల్లా పరిషత్ సభ్యులు నలుగురు అరెస్టు అవడమో వారంటు వున్నందునో పరిషత్ సమావేశానికి హాజరయ్యే స్థితిలో వారు లేరు.

ఈ అవకాశాన్ని తీసుకొని నల్గొండజిల్లా కాంగ్రెసు నాయకులు మీటింగు జరిపించామని అనిపించి వాటికము అడారు. అరెస్టు అయిన అతివాద కమ్యూనిస్టుల విడుదలకు కృషిచేయవలసిందిగా స్వాతంత్ర్య పిపాసకులందరిని కోరుతున్నాము" అని ఆ ప్రకటనలో వుంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూదానం

హైదరాబాద్, జనవరి 7: కడపజిల్లా, జమ్మలమడుగు పంచాయతి సమితిలోని రాజపాలెం వాస్తవ్యులు శ్రీ బూదూరు పెద్దపీరారెడ్డి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ప్రారంభించడానికి 10 వేల రూపాయలు స్థలం దానముచేశారు.

దుకాణ గుమాస్తాల ఫెడరేషన్ సమావేశం

హైదరాబాద్, జనవరి 4: ఆంధ్రప్రదేశ్ దుకాణ గుమాస్తాల ఫెడరేషన్ ప్రత్యేక సమావేశము జనవరి 13, 14 తేదీలలో ఇక్కడ జరుగుతుంది. ఈ సందర్భమున శ్రీ కిషోర్ దత్తు అధ్యక్షతను ఒక ఆహ్వాన సంఘం నిర్మిస్తుంది.

అతివాద కమ్యూనిస్టు అరెస్టు

హైదరాబాద్, జనవరి 7: ప్రభుత్వ రవాణాశాఖ ఉద్యోగులసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావును విన్న శాసనసభ్యుల నివాసాలదగ్గర అరెస్టుచేశారు. అతివాద కమ్యూనిస్టులపై చర్య సందర్భమున ఈ అరెస్టు జరిగింది.

ప॥ గో॥ జిల్లాలో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6: పశ్చిమ గోదావరిజిల్లాలో క్రింది అతివాద కమ్యూనిస్టులు అరెస్టు చేయబడినారు: శ్రీయుతులు ఎం. రామారావు, జి. శ్రీ రామరాజు, యు. రామస్. ఎస్. రామారావు, ఎ. సత్యనారాయణ, జి. సత్యనారాయణస్, యు. రాజు, జి. వెంకటరాజు, ఎ. సుబ్బారావు, బి. నారాయణమూర్తి, ఎ. వెంకటేశ్వరరావు.

టాటా కంపెనీలో ఉత్పత్తి పెరుగుదల

బొంబాయి, జనవరి 7: జంషెడ్పూరులోని టాటా ఇనుము-ఉక్కు పర్యుషాపులో ఉత్పత్తి డిసెంబరులోకూడా-రెండవసారి - అభివృద్ధిని సాధించింది. నవంబరులో 135300 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగగా డిసెంబరులో 142500 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది. ఉక్కుషీట్ల తయారీ నవంబరులో 173200 మెట్రిక్ టన్నులు, డిసెంబరులో 179300 మెట్రిక్ టన్నులు జరిగింది. అలాగే ఇనుము ఉత్పత్తి కూడా పెరిగింది.

కాంగో తిరుగుబాటుదార్లకు చైనా ఆయుధాలు

బక్యరాజ్యసమితి, జనవరి 7: చైనానుంచి కాంగో తిరుగుబాటుదార్లకు సమ్మయి అవుతున్న ఆయుధాలను సూడాన్ సరిహద్దు ప్రాంతాలలో పట్టుకొనబడినట్లు కాంగో భద్రతామండలికి తెలియజేసింది.

ఈ ఆయుధాలు సోవియట్‌రష్యాలో ఉత్పత్తి అయిన తారీఖులో బట్వాడా అవుతున్నట్లు కాంగో ప్రధాన ప్రతినిధి మండలికి ఒక నివేదిక ప్రకటించారు.

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ "హెయిర్ రంజన్" ఆయుర్వేదిక్ పెంచెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటతెల్లవానిని నల్లనిగా మారి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును, శ-ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-.

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

పండిత డి. గోపాలాచార్యులవారి

ఓషధామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ఉచితం

ఎవరికు
వినానకుమారి క్యాలెండర్!

మీరు ఆపేక్షగా అట్టే పెట్టుకుందామనుకునే క్యాలెండర్—అందాల సినిమా తారా మీనాకుమారి క్యాలెండర్! మీరు ఒక టినోపాల్ ప్యాక్ కొన్నప్పుడు ఇది మీకు ఉచితం. ఇవ్వాళే తెచ్చుకోండి—స్టాక్స్ ఉన్నంతవరకే!

మీరు మీ క్యాలెండర్‌ని ఎలా పొందగలరు?

1 కొనేది ప్రత్యేక బహుమతి టినోపాల్ ప్యాక్ అని రూఢి చేసుకోండి.
2 సీల్ వగులగొట్టి లోపలఉన్న టోకెన్‌ను బయటకు తీయండి.
3 టోకెన్‌లో బొమ్మభాగం చించుకుని, అట్టపెట్టుకోండి.
4 మిగిలినభాగం మీడీలర్‌కు యివ్వండి—బదులుగా, ఉచితంగా, క్యాలెండర్ వస్తుంది!

వ్యర్థగా మరోసారి తిరగ్గుర్లేకుండా ఈ వివరాలూలోనే చెయ్యండి. అయితే, ఇది గుర్తు పెట్టుకోండి— మీ టోకెన్‌ను ఉచితమైన క్యాలెండర్ కోసం, మీకు టినోపాల్ బహుమతి ప్యాక్ అమ్మిన షాపులో డీలర్ వద్దకే మార్చుకోగలరు.

సుహృద్ గైయిగి లిమిటెడ్,
పి.ఓ. బాక్స్ 965 బొంబాయి-1. బి.ఆర్.

ఈ బహుమతి మద్రాసునీటి, మధురైలో మాత్రము—స్టాకు అయినంతవరకు లభించును.

టివియస్ రిట్రెడింగ్ వైశిష్ట్యానికి నిదర్శనము

ఇది టివియస్ రిట్రెడ్ చేసిన టైరు 56,394 మైళ్ళు వచ్చింది ఇంకా పనిచేస్తుంది*

టైర్ల రికార్డు	
మొట్ట మొదటి క్రొత్తటైరు—	36,987 మైళ్ళు
తొలిసారి టివియస్ రిట్రెడ్—	41,073 మైళ్ళు
రెండోసారి టివియస్ రిట్రెడ్	15,321 మైళ్ళు. ఇంకా 10,000 మైళ్ళుకూడా వస్తుంది.

ఇది రెండవ రిట్రెడ్ మీదున్నది. మరొకసారి కూడా రిట్రెడ్ చేయవచ్చు. టివియస్ రిట్రెడ్‌లో ఇటువంటి అసాధారణమైన మన్నిక సామాన్యం. శాస్త్రీయంగా, శ్రద్ధగా, జాగరూకతతో రిట్రెడింగ్ చేయడంవల్లనే ఇది సాధ్యమయింది.

ఇదే మేము ఇక్కడ చేసేది:

1. టైర్లను శుభ్రపరచి, గాజు పెంకులు, మేకులు, రాళ్ళు మొదలగు బాహ్య పదార్థాలను తొలగించి, లోపలి దెబ్బతిన్న భాగాలను జాగ్రత్తగా రిపేరుచేసి, మేలిరకం రిట్రెడింగ్‌కి సిద్ధం చేస్తాము.
2. అవసరమైనచోట కొత్త స్టైలను చేర్చి కేసింగులను దృఢపరుస్తాము.
3. రిట్రెడింగుకు ఉపయోగించే మిక్కిలి దళసరి కామెల్‌బాక్ రబ్బరులోని జిగురును కాపాడడానికి, ఎయిర్ కండిషన్ గదులలో శుభ్రపరచి ఉంచిన రబ్బరు అది.

టివియస్ రిట్రెడ్ టైరు మొత్తముమీద రాలా మైళ్ళు వస్తుంది. మీరు వెచ్చించే ఒక్కొక్క రూపాయికి మీకు ఎక్కువ మైళ్ళు గిట్టుబడి.

TVS
టివియస్—
ఇండియాలో రిట్రెడ్‌చేసే సంస్థల్లోకల్లా పెద్దది.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
(టివియస్ సంస్థ)
ఫ్యాక్టరీలు: పుదుక్కోట్టై - మద్రాసు - కోయంబత్తూరు
బెంగుళూరు - తిరువల్వేలి - శికింద్రాబాదు

చూడండి: ఇది ప్రస్తుతం వాడకంలో ఉన్న టైరు చిత్రమే. రికార్డులు మా మద్రాసు ఆఫీసులో చూడవచ్చు..

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at the Andhra Patrika Press, 6&7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras: 29766, 29767 & 21747; Hyderabad: 42703.